నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 18, ఫిబ్రవరి 2026 16 పేజీలు

నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త
నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లా కేంద్రానికి గుండెకాయలా ఉన్న

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఈ సంవత్సరం అధిక వర్షపాతం నమోదయింది. వర్షాలు కూడా ఆశించిన దానికంటే ఎక్కువగా కురిసాయి. ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, బావులు నిండాయి. అలుగులు కూడా పోశాయి. రెండు పంటలకు పుష్కలంగా నీరు అందింది. వేసవి కాలం ప్రారంభం అవుతున్న నేపద్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇప్పటికే భూగర్భ జలం పడిపోతుంది. ఈ క్రమంలో గ్రామాల్లో నీటి సంరక్షణ చర్యలను చేపట్టేందుకు భూగర్భ జలాల పెంపుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

పడిపోతున్న.. భూగర్భ.. జలం

నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

పొదుపు పాటించాలని అవగాహన

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు

నీటి పొదుపు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. గృహాల్లో తప్పనిసరిగా వర్షపు నీరు భూమిలోకి చేరేలా ఇంకుడు గుంతలతోపాటు గృహాల్లో వాడిన వ్యర్థపు నీరు చేరేలా సోక్ ఫిట్స్ నిర్మించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పార్కులు, బస్టాండ్లు, మైదానాలు తదితర ప్రాంతాలలో ఇంకుడు గుంతలు నిర్మించి వాటిని సక్రమంగా నిర్వహించుకోవాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వివిధ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామాలు 23 మండలాలు నల్లగొండ జిల్లాలో 869 గ్రామాలు 33 మండలాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామాలు 17 మండలాలు ఉన్నాయి. మండల పరిషత్, ఆర్డబ్ల్యూఎస్, ఉపాధి పథకం శాఖల అధికారులు గ్రామాల్లో నీటి సంరక్షణ చర్యలపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముందస్తు చర్యలు చేపట్టకపోతే ఏప్రిల్, మే మాసాల్లో తీవ్ర తాగునీటి సమస్యను

కెమికల్ ఫ్యాక్టరీల్లో.. క్రిమినల్ రియాక్టర్లు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:
జిల్లాలోని కెమికల్ పరిశ్రమల్లో వరుసగా జరుగుతున్న రియాక్టర్ పేలుళ్లు, అగ్ని ప్రమాదాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. కార్మికుల ప్రాణాలను బలి తీసుకుంటున్న ఈ ప్రమాదాలు పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై పెద్ద ప్రశ్నార్థక చిహ్నం మిగులుస్తున్నాయి. నిర్వాహకుల నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా ఈ ఘటనలు పునరావృతమవుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో జిల్లా పరిధిలోని చౌటుప్పల్ ,పోచంపల్లి, బీబీనగర్ ,బొమ్మలరామారం ,తుర్కపల్లి ,యాదగిరిగుట్ట, మోటకొండూరు ,ఆలేరు, భువనగిరి తదితర మండలాల్లో కెమికల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసేందుకు బడా పారిశ్రామికవేత్తలు ఆసక్తి కనపరుస్తున్నారు .ప్రధానంగా చౌటుప్పల్ ,పోచంపల్లి మండలాల్లో వందల కొద్ది రసాయన

వరుస పేలుళ్లతో కార్మికుల ప్రాణాల బలి

భద్రతా ప్రమాణాలు గాలికి..

నోటీసులతో సరిపెడుతున్న అధికారులు

భయాందోళనలో సమీప గ్రామాలు వణికిపోతున్న సమీప గ్రామాల ప్రజానీకం

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

నల్లగొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త
ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించేందుకు పాలనలో మంచి దక్షతను సంపాదించాలని

గరిడేపల్లిలో

వెరైటీ మోసం...

దర్జాగా కార్లో వచ్చి మోసం చేసిన వైనం

కిరాణం షాప్ యజమానికి 25 వేల కుచ్చుటోపి

సీసీ పుటేజీలో అగంతకుల కారు

పోలీసులకు ఫిర్యాదు చేసిన దుకాణ యజమాని

గరిడేపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త
మోసానికి కూడా కాదేది అనర్హం అన్న చందంగా మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఇద్దరు అగంతకులు వెరైటీగా మోసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.... నేటి ఇంటర్నెట్, డిజిటల్ యుగంలో ఎదుటివారికి అర్థం కాకుండా సులువుగా.....

పడిపోతున్న భూగర్భ జలం

మొదటి పేజీ తరువాయి..

ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే ప్రణాళిక బద్ధంగా తాగునీటి సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టారు. నీటిని సంరక్షించడంతోపాటు పొదుపు చేయడం ద్వారా భావితరాలకు అందించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. రోజురోజుకు పట్టణాలలో, గ్రామాలలో జనాభా పెరుగుతుంది. అంతేకాకుండా సాగు చేసే భూమి వినియోగం కూడా పెరుగుతుంది. దీంతో నీటి అవసరం మరింత పెరిగింది. అవసరాలకు తగ్గట్టుగా నీటి లభ్యత లేకపోవడంతో కొరత ఏర్పడుతుంది. రైతులు విపరీతంగా బోర్లు వేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో చెరువులు కుంటలు ఆక్రమణకు గురవుతున్నాయి. చెట్లను కూడా నరికి వేయడంతో భూతాపం పెరుగుతుంది. ఈ క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే నీటి పొదుపు పై అవగాహన లేకపోతే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గత మూడు మాసాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నీటి లభ్యత పరిశీలిస్తే భూగర్భ జలాలు తగ్గిపోతున్న విషయం స్పష్టంగా కనబడుతుంది. నల్లగొండ జిల్లాలో నవంబర్లో 4.86 మీటర్ల లోతులో భూగర్భలు లభించగా డిసెంబర్లో 5.08 మీటర్లకు చేరింది. జనవరిలో 5.52 మీటర్ల లోతులో నీరు లభ్యమవుతుంది. సూర్యాపేట జిల్లాలో నవంబర్లో 2.78 మీటర్ల లోతులో నీరు లభ్యం కాగా డిసెంబర్లో 4.22 మీటర్లలో జనవరిలో 4.87 మీటర్ల లోతులో నీరు లభ్యమవుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో నవంబర్లో 4.5 0 మీటర్ల లోతులో నీరు లభ్యం కాగా డిసెంబర్లో 4.81 మీటర్ల లోతులో నీరు లభ్యమయింది. జనవరిలో 5.49 మీటర్ల లోతులో నీరు లభ్యమయింది. దీనిని బట్టి చూస్తే భూగర్భ నీటిమట్టం పడిపోతూ వచ్చింది. మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో మరింత భూగర్భ నీటిమట్టం పడిపోయే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని అధికారులు వేసవిలో తాగునీటి సమస్యను ప్రజలు ఎదుర్కోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఈ సంవత్సరము ఎండలు కూడా మండే అవకాశం కనిపిస్తుంది. గత రెండు మూడు రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పగటిపూట ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల సెల్సియస్ కు చేరుతుంది. ముందు ముందు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. గత సంవత్సరం మే మాసంలో భూగర్భ జలాలు 8 మీటర్ల నుండి 12 మీటర్ల లోతులో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా లభ్యమయింది. దీంతో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురయ్యారు. సదరు పరిస్థితులు ఏర్పడకుండా ఉండేందుకు ప్రణాళిక బద్ధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మానవ జీవితంలో నీటి వినియోగము ప్రతిరోజు అవసరం. ఈ క్రమంలో నీటి కొరత ఏర్పడితే కలిగే ఇబ్బందులు అందరికీ తెలిసిందే. ఇబ్బందులను గుర్తించి అధికారులు తాగునీటి సమస్య అధిగమించే చర్యలు తీసుకుంటున్నారు. ఈ వేసవిలో ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో, పట్టణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి వ్యర్థపు నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతల్లోకి చేరేలా భూగర్భ నీటిమట్టం పెరిగేలా పటిష్ట చర్యలను తీసుకుంటున్నారు.

కెమికల్ ఫ్యాక్టరీల్లో కిల్లర్ రియాక్టర్లు

మొదటి పేజీ తరువాయి..

పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇస్తున్న అధికార యంత్రాంగం భద్రత ప్రమాణాలు మాత్రం గాలికి వదిలేస్తున్నారు అన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఫలితంగా రసాయనిక పరిశ్రమల్లో తరచు రియాక్టర్ పేలి కార్మికుల నిండు ప్రమాణాలు గాలిలో కలుస్తున్న వాటిపై దృష్టి పెట్టిన నాధుడే కరువయ్యారు. ఇదిలా ఉండగా గతంలో చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో రియాక్టర్ పేలి ఒకరు మృతి చెందారు .చౌటుప్పల్ మండలం కోయలగూడెంలో ఎస్ .వి ల్యాబ్ లో రియాక్టర్ పేలి ఇద్దరు మృతి చెందిన సంఘటన సైతం లేకపోలేదు. బీబీనగర్ మండలం నెమర గోముల గ్రామంలో ఉన్న ఓ రసాయన పరిశ్ర మలో రియాక్టర్ పేలి ఎనిమిది మంది కార్మికుల నిండు ప్రాణాలు గాలిలో కలిసిన సంఘటనలు సైతం లేకపోలేదు .గత సంవత్సరం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో రియాక్టర్ పేలి ఒకరు ముందు మృతి చెందారు .మోటకొండూరు మండలంలో ప్రీమియర్ ఎక్స్ ప్లోజింగ్ కంపెనీలో రియాక్టర్ పీలి నలుగురు కార్మికులు మృతి చెందిన సంఘటన సైతం లేకపోలేదు. రసాయన పరిశ్రమల్లో రియాక్టర్లు పేలి కార్మికుల నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయన్న సంఘటనకు మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే ఇవి.

రియాక్టర్లు టైమ్ బాంబుల్లా మారుతున్నాయా?...

పరిశ్రమల్లో కీలకమైన కెమికల్ రియాక్టర్లు సరైన నిర్వహణ లేక ప్రమాదకరంగా మారుతున్నాయి. అధిక ఒత్తిడి నియంత్రణ వ్యవస్థలు పనిచేయకపోవడం, సేఫ్టీ వాల్వులు విఫలమవడం, పాత యంత్రాలను మార్చకుండా కొనసాగించడం వల్ల పేలుళ్లు జరుగుతున్నట్లు సమాచారం. కొన్నిచోట్ల సాంకేతిక లోపాలను గుర్తించినప్పటికీ, నిర్వాహకులు వాటిని పట్టించుకోకుండా ఉత్పత్తి కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రాణాలను పణంగా పెడుతున్న కార్మికులు....

ప్రమాదాల సమయంలో ఫ్యాక్టరీల్లో పనిచే స్తున్న కార్మికులే తీవ్రంగా గాయపడుతున్నారు. కొన్నిసార్లు ప్రాణాలు కోల్పోతున్నారు.సరైన భద్రతా పరికరాలు లేకపోవడంప్రమాద సమయంలో హెచ్చరిక వ్యవస్థలు పనిచేయక పోవడంభద్రతా శిక్షణ లేకుండా పని చేయించడం వంటి అంశాలు కార్మికుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి.

భద్రతను గాలికి వదిలేసిన నిర్వాహకులు..

పరిశ్రమల్లో తప్పనిసరిగా అమలు చేయాల్సిన భద్రతా ప్రమాణాలు పూర్తిగా నిరక్ష ్యం అవుతున్నాయి. రెగ్యులర్ సేఫ్టీ ఆడిట్‌లు నిర్వహించకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలు సరిగా లేకపోవడం వంటి లోపాలు బయటపడుతున్నాయి. ఉత్పత్తి, లాభాలకే ప్రాధాన్యం ఇస్తూ కార్మికుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నోటీసులకే పరిమితమవుతున్న అధికార యంత్రాంగం..

ప్రమాదం జరిగిన వెంటనే పరిశ్రమల శాఖ, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్లు, కాలుష్య నియంత్రణ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు నిర్వహిస్తున్నా, కఠిన చర్యలు మాత్రం కనిపించడం లేదు.నోటీసులు జారీ చేయడం, తాత్కాలికంగా కార్యకలాపాలు నిలిపివేయడం తప్ప, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

విషవాయువులతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు...

ప్రమాదాల సమయంలో విడుదలవుతున్న విషవాయువులు గాలిలో కలిసిపోతూ సమీప గ్రామాల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. శ్వాస సంబంధిత సమస్యలు, కంటి మంట, తలనొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలో జీవిస్తున్నారు.

ప్రమాదం జరిగినప్పుడే అధికారుల హడావిడి,ఆ తర్వాత మామూలే...

ఘటన జరిగిన సమయంలో మాత్రమే అధి కారులు హడావుడిగా స్పందించడం, ఆ తర్వాత పరిస్థితిని పట్టించుకోకపోవడం సాధారణంగా మారింది. వరుస ప్రమాదాలు జరుగుతున్న ప్పటికీ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోక పోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని పెంచుతోంది.

కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్..

ప్రాణ నష్టాలకు కారణమైన పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

ప్రకాశం బజార్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం 4 గంటల నుండే ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని లతీఫ్ సాబ్ గుట్ట, ప్రకాశం బజార్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ప్రకాశం బజార్లో ఫుట్ పాత్ పై చిరు వ్యాపారులు , పూలు ,పండ్లు వ్యాపారాలు చేసుకునేవారు డివైడర్ మధ్యలో వాటిని ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రమాదాలు సంభవిస్తున్నాయని చాలా రోజుల నుండి ప్రజలు తన దృష్టికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే డివైడర్లను తొలగించి అక్కడ వ్యాపారాలు నిర్వహించుకునే సుమారు 60 నుండి 70 మంది పూలు, పండ్లు, ఇతర చిరు వ్యాపారుల దుకాణాలన్నింటిని జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయ స్థలంలోకి తరలించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అక్కడ వ్యాపారాలు నిర్వహించుకునెందుకు అనువైన స్థలం ఉందని, అంతేకాక పార్కింగ్ కి ఇబ్బంది లేదని, ప్రస్తుతం ప్రకాశం బజార్లో 60 నుండి 70 మంది చిరు వ్యాపారులు ఫుట్పాత్ పై వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని, అలాంటి వారందరిని గుర్తించి వారికి పాత కలెక్టర్ కార్యాలయ స్థలంలో వారి షాపు పరిమాణాలను బట్టి 50, 70, 100 గజాల స్థలాలను కేటాయిస్తామని మంత్రి తెలిపారు. పాత కలెక్టర్ కార్యాలయం స్థలంలో ప్రస్తుతం ఉన్న డీసీఎం పార్కింగ్ ను దేవరకొండ రోడ్ లోని హౌసింగ్ బోర్డ్ స్థలంలోకి తక్షణమే మార్చాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రకాశం బజార్ లోని డివైడర్లను జెసిబి లో సహాయంతో అప్పటికప్పుడే తొలగించే చర్యలను చేపట్టారు. సాయంత్రంలోగా డివైడర్ తొలగింపును పూర్తి చేయాలని, అదేవిధంగా పాత కలెక్టరేట్ స్థలంలో సీసీ వేయించి మార్కింగ్, లైనింగ్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రకాశం బజార్లో భూగర్భ ఎలక్ట్రిసిటీ తో పాటు, సిసి రోడ్డు కొత్తగా వేయిస్తామని, ఇకపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ రద్దీ లేకుండా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్థానిక చిరు వ్యాపారుల తో మాట్లాడారు. వ్యాపారాలు నిర్వహించుకునే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని, ముఖ్యంగా పేదలకు ఎలాంటి ఇబ్బంది కలగనివ్వమని, అందరికీ షాపులను కేటాయించి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గులాం ఖాదర్ పండ్ల వ్యాపారి నుండి మంత్రి అప్పటికప్పుడే 30 వేల రూపాయలు చెల్లించి పండ్లను కొనుగోలు చేసి అందరికీ పంపిణీ చేశారు. ప్రకాశం బజార్లో సుమారు రోజు 10,000 మంది వ్యాపారం నిమిత్తం సందర్శిస్తుంటారని, గతంలో చిన్న వ్యాపారాలు, షాపులు ఉండేవని, ఎలాంటి రద్దీ ఉండేది కాదని జనాభా పెరగడం, వ్యాపారాలు పెరగడం వల్ల ప్రస్తుతం విపరీతమైన రద్దీ ఏర్పడి ట్రాఫిక్ తో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని డివైడర్ తొలగింపు, పూలు, పండ్ల వ్యాపారాలు, చిరు వ్యాపారులను పాత కలెక్టరేట్ కార్యాలయం స్థలంలోకి తరలించాలని చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. పేదవారికి ఎప్పుడు తాను సహాయం చేస్తానని, పేదల పక్షాన ఉంటానని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. ఎస్పీ శరత్చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, ట్రాన్స్కో, మున్సిపల్, తదితర అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గరిడేపల్లిలో వెరైటీ మోసం...

మొదటి పేజీ తరువాయి..

తెలివిగా.. మోసం చేస్తున్న సంఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. సైబర్ మోసాలు.. డిజిటల్ మోసాలు.. ఒకటేమిటి ఇటీవల ఎన్నడూ తెలియనటువంటి.. జరగనటువంటి.. వింతగా అనిపించే వెరైటీ మోసాలు జరుగుతున్నాయి.. దీనిలో భాగంగానే మండల కేంద్రమైన గరిడేపల్లి లో రెండు రోజుల క్రితం పోలీస్ స్టేషన్ ఎదురుగా.. హైవే పక్కన.. మిట్ట మధ్యాహ్నం అందరూ చూస్తుండగానే ఇద్దరు అగంతకులు షిఫ్ట్ కారులో వచ్చి.. దర్జాగా 25 వేల రూపాయల విలువగల సామాగ్రిని మోసం చేసి తీసుకుని వెళ్లిపోయారు.. గరిడేపల్లి లోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న సాయి బాలాజీ కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ షాప్ లో కి ఒక కారులో ఇద్దరు అగంతకులు వచ్చారు. షాపులోకి వెళ్లారు. షాపు యజమాని శ్రీరామ్ సీతారాములను కిరాణం సరుకులు కావాలని అడిగారు. ఏమేం కావాలని యజమాని అడగగా మంచి నూనె క్యాన్లు ఐదు, బియ్యం బస్తాలు ఐదు, ఇలా వివిధ రకాల కిరాణం సరుకులను తీసుకొని 25 వేలకు పైగా బిల్లు చేశారు. ఈ ఇద్దరు అగంతకులలో ఒకరు స్వామి మాల ధరించి ఉన్నాడు. అతను దుకాణ యజమానితో మాట్లాడుతూ సరుకులు చెబుతుండగా సదరు కిరణం సరుకులను మరొక అగంతకుడు తీసుకువెళ్లి కారులో పెట్టారు. అంతా అయిపోయిన అనంతరం ఎలాంటి అనుమానం రాకుండా బిల్లు ఎంతయింది అని అడిగాడు. యజమాని సీతారాములు 25వేల రూపాయలకు పైగా బిల్లు అయిందని చెప్పాడు. సదరు అగంతకుడు వెంటనే ఫోన్ తీసి యజమాని ఫోన్ నెంబర్ అడిగి ఫోన్ పే ద్వారా 25 వేల రూపాయలు కొట్టినట్లు చూపించి హడావుడిగా కారు వద్దకు వెళ్లాడు. అతను వేసిన డబ్బులు ఫోన్ పే ద్వారా రాకపోవడం విషయాన్ని గమనించిన యజమాని సీతారాములు వెంటనే బయటికి వచ్చి డబ్బులు రాలేదని చెబుతుండగానే అగంతకులు కారు ఎక్కి పరారయ్యారు. దీంతో యజమాని లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ కి పరిగెత్తాడు. వెంటనే నేరేడుచర్ల లో తెలిసిన వారికి ఫోన్ చేసి కార్లు ఏదైనా వస్తే ఆపి చెక్ చేయమని ఆదేశించారు. కానీ అప్పటికే అగంతుకుల కారు మరోవైపుకి మళ్ళీ వెళ్లిపోయింది. గరిడేపల్లి మెయిన్ రోడ్డుపై ఉన్న సిసి కెమెరాలలో అగంతకులు వెళ్తున్న కారు నంబర్ తో సహా నమోదయింది. ఆ నెంబర్ తీసుకుని పోలీస్ స్టేషన్లో విచారణ చేయగా ఆ నెంబరు హుజూర్నగర్ లోని ఒక లారీకి సంబంధించిందిగా గుర్తించారు. అంటే అగంతకులు కారుకు తప్పుడు నెంబర్ తగిలించి మోసం చేసేందుకు తెగించారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి మోసం జరగలేదని చూడలేదని అక్కడ ఉన్న స్థానికులు చర్చించుకోవడం కనిపించింది. దీంతో సదరు యజమాని చేసేది ఏమీ లేక పోలీస్ స్టేషన్లో జరిగిన విషయంపై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఇలా కూడా మోసం చేయవచ్చా... ఇలా అయితే ఎవరిని నమ్మాలి ఎవర్ని నమ్మవద్దు వ్యాపారాలు ఎలా చేసుకోవాలి అంటూ స్థానికంగా ఉన్న దుకాణ యజమానులు ముక్కున వేలు వేసుకుంటున్నారు.... ఏది ఏమైన ప్పటికీ బంగారం దుకాణమైన.... కిరాణం దుకాణమైన ఘరానా మోసగాళ్లకు ఆధు నిక టెక్నాలజీ అండగా నిలుస్తుంది అనడానికి గరిడేపల్లి లో కిరాణం దుకాణంలో జరిగిన వెరైటీ మోసం అద్దం పడుతుంది.. అనటంలో సందేహం లేదు...

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రొబేషనరీ గ్రూప్ 1 అధికారులకు సూచించారు. మంగళవారం సుమారు 54 మంది ప్రొబేషనరీ గ్రూప్ 1 అధికారులు శిక్షణలో భాగంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో మంగళ బుధ రెండు రోజులపాటు శిక్షణ పొందే నిమిత్తం జిల్లాకు రావడం జరిగింది. ముందుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వారితో సమావేశమైన జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా వివరాలను, తెలియజేశారు. తెలంగాణలోనే నల్గొండ జిల్లా అతిపెద్ద జిల్లా అని, 566 రెవెన్యూ గ్రామాలు, 869 గ్రామపంచాయతీలు ఉన్నాయని, 2011 జనాభా లెక్కల ప్రకారం 16 లక్షల 18 వేల జనాభా ఉందని, 61!! అక్షరాస్యత ఉన్న జిల్లాలో సుమారు 77!! ప్రజలు వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారని, జిల్లాలో మారుమూల గిరిజన ప్రాంతాలు, నాగర్జున సాగర్ ప్రాజెక్టు కింది కమాండ్ ఏరియాలో ఉండే మిర్యాలగూడ, నాగార్జునసాగర్ వంటి ప్రాంతాలు ఉన్నాయని, మారుమూల గిరిజన ప్రాంతాలలో కమ్యూనికేషన్ సదుపాయాలు కొన్ని గ్రామాలలో ఉన్నాయని తెలిపారు. గ్రూప్ 1 శిక్షణ అధికారులు వారి శిక్షణలో భాగంగా గ్రామాలకు వెళ్లి అధ్యయనం చేసిన అనంతరం ముఖ్యమైన పారామీటర్స్ పై నివేదిక తయారు చేసుకోవాలని, ఇది భవిష్యత్తు పరిపాలనలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలో అమలు చేస్తున్న అనేక పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని ఆయన వెల్లడించారు. వీటన్నిటిపై అధ్యయనం చేసి భవిష్యత్తులో ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషి చేయాలని ప్రొబేషనరీ అధికారులకు పిలుపునిచ్చారు. కాగా 54 మంది శిక్షణ గ్రూపు1 అధికారులు మంగళ బుధ రెండు రోజులపాటు జిల్లాలోని కొండమల్లేపల్లి మండలం చెన్నమనేనిపల్లి, పీఏ పల్లి మండలం ఆర్ఆర్ గూడెం, చింతపల్లి మండలంలోని గొల్లపల్లి, దేవరకొండ మండలం మైనంపల్లి, తూర్పుపల్లి, వేములపల్లి మండలం శెట్టి పాలెం, లక్ష్మీదేవి గూడెం, మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్, యాద్గార్ పల్లిలలో సందర్శించి గ్రామీణ ప్రాంతంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, గ్రామీణ జీవన విధానాన్ని అధ్యయనం చేయనున్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు, ఎం సి హెచ్ ఆర్ డి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

పసికందును కంపచెట్లలో పడేసిన హృదయ విదారక ఘటన

కోదాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

తల్లి గర్భంలో తొమ్మిది నెలలు మోసిన పసికందును పుట్టిన కొద్ది గంటల్లోనే కంపచెట్టులో పడేసిన హృదయ విదారక ఘటన మండల పరిధిలోని గుడిబండలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర ఆవేదనకు గురిచేసింది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, గుడిబండ గ్రామ పరిసరాల్లోని కంపచెట్ల మధ్య నుంచి బిడ్డ ఏడుపు వినిపించడంతో అక్కడికి చేరుకున్న వారు ఓ పసికందును గుడ్డలో చుట్టి పడేసిన పరిస్థితిలో గుర్తించారు. చలికి వణుకుతూ, ఆకలితో అల్లాడుతున్న ఆ బిడ్డను వెంటనే స్థానికులు రక్షించి సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు శిశువుకు చికిత్స అందిస్తూ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.అమ్మా.. నేను పుట్టడమే నేరమా?" అని ఆ పసికందు మౌనంగా ప్రశ్నిస్తున్నట్టుగా ఈ ఘటన ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేస్తోంది. సామాజిక ఒత్తిళ్లు, అవాంఛిత గర్భధారణ, లింగ వివక్ష వంటి కారణాల వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమీప ప్రాంతాల్లో సీసీటీవీ దృశ్యాలు, ఆసుపత్రుల రికార్డులు పరిశీలిస్తూ బాధ్యుల కోసం గాలిస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.గ్రామస్థులు ఈ ఘటనపై తీవ్ర

ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "బిడ్డను పోషించలేకపోతే ప్రభుత్వ ఆశ్రయ కేంద్రాలకు అప్పగించాలి గానీ ఇలా వదిలేయడం అమానుషం అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మానవత్వం మంటల్లో కాలిపోకుండా నిల బెట్టాల్సిన బాధ్యత ఎవరిది?ఈ దారుణం సమాజానికి మరో హెచ్చరిక. పసికందుల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిశు సంరక్షణ కేంద్రాలు, "క్రేడిల్ బేబీ" పథకాలు ఉన్నప్పటికీ అవగాహన లోపమే ఇలాంటి ఘటనలకు కారణమవు తోందని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మానవత్వం మళ్లీ మేల్కొనాలి.. ప్రతి పసికందు సురక్షితంగా ఉండాలి.

లారీ ఢీ... దంపతుల మృతి

హాలియా ప్రభాతవార్త ఫిబ్రవరి 17

లారీ ఢీకొన్న ప్రమాదంలో దంపతులు మృతి చెందిన సంఘటన హాలియా పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం పెద్దవూర మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన పిట్టల వెంకటయ్య సుమారు 55 సంవత్సరాలు భార్య పిట్టల మల్లమ్మ సుమారు 50 సంవత్సరాలు. దంపతులిద్దరూ స్వగ్రామం నుండి హాలియా కు వస్తుండగా హాలియా ఎడమ కాలువ వంతెనపై లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఘటన విషయమై పోలీసు దర్యాప్తు చేస్తున్నారు.

కొమరబండ చెరువులో మృతదేహం లభ్యం

కోదాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

మున్సిపల్ పరిధిలోని కొమరబండ చెరువులో మంగళ వారం మృత దేహం లభ్యమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణం లోని సాయిబాబా థియేటర్ వీధిలో గల వంగవీటి జయకృష్ణ గా గుర్తింపు. సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి మృతదేహాన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. సదరు వ్యక్తి మృతికి గల కారణాలపై పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

నేరాలు-దారుణాలు

అప్పుల బాధతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 17

అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటన నిడమనూరు మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. నిడమనూరు ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు గ్రామానికి చెందిన పసుపులేటి కొండల్ (40) అనే వ్యక్తి హాలియా మున్సిపల్ లో టిఫిన్ సెంటర్ నడుపుతున్నాడు. బిజినెస్ కోసం తెచ్చిన అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక మదనపడి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. కొండల్ మంగళవారం రాత్రి నిడమనూర్ మండల కేంద్రంలోని తన ఇంటికి వచ్చాడు. రాత్రి కొండల ఇంట్లో పడుకోగా, బయట తన తమ్ముడు శ్రీనివాస్ పడుకున్నాడు. అర్ధరాత్రి తమ్ముడు శ్రీనివాసు కొండల్ ను లేపగా తాను కొద్దిసేపు పడుకొని 3 గంటల సమయంలో హాలియాలోని తాను టిఫిన్ సెంటర్ కి వెళ్తానని చెప్పి పడుకున్నాడు. మంగళవారం ఉదయం తెల్లవారు జామున అందాజా 5.30 గంటలకి శ్రీనివాస్ లేచి చూడగా, కొండల్ ఇంటి పై కప్పుకు ఉన్న ఇనప పైపుకి చీరతో ఉరి వేసుకుని చనిపోయాడు. వెంటనే అతని తమ్ముడు పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 207 of 2023 in OS. No 277 of 2022

Between:
R. Anil Kumar
...Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others
.... Respondents/Defendants

To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

NOTICE

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned unserved. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"By order of the court"
M/s **TEKULA MAHESHWAR RAO** ADVOCATES
Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 208 of 2023 in OS. No 278 of 2022

Between:
R. Anil Kumar
...Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others
.... Respondents/Defendants

To, Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

NOTICE

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned unserved. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"By order of the court"
M/s **TEKULA MAHESHWAR RAO** ADVOCATES
Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 209 of 2023 in OS. No 279 of 2022

Between:
R. Anil Kumar
...Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others
...Respondents/Defendants

To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

NOTICE

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned unserved. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"By order of the court"
M/s **TEKULA MAHESHWAR RAO** ADVOCATES
Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 210 of 2023 in OS. No 280 of 2022

Between:
R. Anil Kumar
...Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others
.... Respondents/Defendants

To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

NOTICE

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned unserved. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"By order of the court"
M/s **TEKULA MAHESHWAR RAO** ADVOCATES
Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 211 of 2023 in OS. No 281 of 2022

Between:
R. Anil Kumar
...Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others
.... Respondents/Defendants

To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

NOTICE

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned unserved. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"By order of the court"
M/s **TEKULA MAHESHWAR RAO** ADVOCATES
Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 212 of 2023 in OS. No 282 of 2022

Between:
R. Anil Kumar
...Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others
... Respondents/Defendants

To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

NOTICE

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned unserved. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"By order of the court"
M/s **TEKULA MAHESHWAR RAO** ADVOCATES
Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM JFCM MAHBOOB NAGAR DISTRICT AT: JADCHERLA
I.A No. 213 of 2023 in OS. No 283 of 2022

Between:
R. Anil Kumar
...Petitioner/Plaintiff
And
Mohd. Ameeruddin and others
....Respondents/Defendants

To,
Smt. ANUBOLU KRISHNA KUMARI W/O RAGAVA REDDY Aged about: 31 Yrs Occ: Business R/o H.No 4-143, Santhagudem post, Kandukur Nalgonda District (Respondent No. 9)

NOTICE

Please take Notice that, the Plaintiff named above has filed the above suit for Declaration & Possession against you. The Summons sent to you were returned unserved. The above matter is posted on 27-02-2026 before the Hon'ble court at 10.30 AM for your appearance.

Therefore, you are hereby informed to appear before the Hon'ble court on the above-mentioned date & time either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"By order of the court"
M/s **TEKULA MAHESHWAR RAO** ADVOCATES
Flat No. 102, Alekhya Residency, H. No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad-500028, Telangana
Mob: 9246288929
COUNSEL FOR THE PLAINTIFF

సహజసిద్ధ పద్ధతులతో చీడ, పీడల నివారణ

నడిగూడెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

సహజసిద్ధ పద్ధతులతో చీడలను నివారించవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వల్లాపురం లో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన పొలం బడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత రబీ సీజన్ లో వరి పంట ఎదిగే, పిలకలు వేసే దశలో ఉందని, పొలం ఆరోగ్యవంతంగా పెరగాలంటే నీటి ద్వారా నేలకు జీవామృతం పారించాలన్నారు. అలాగే పంటకు నష్టం చేసే కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టు పురుగు, ఉల్లికోడు, తాటాకు తెగులు ఆశిస్తే నీమాస్త్రం లేదా వేప గింజల ద్రావణం లేదా తూటి కాడ ఆకు ద్రావణం పిచికారీ చేయాలన్నారు. అలాగే అగ్గి తెగులు, బాక్టీరియా ఆకు

ఎండు తెగులు, ఆశిస్తే ఆవు మూత్రం పేడ ద్రావణం పిచికారీ చేయవచన్నారు. ఈ పద్ధతులు ప్రతి రైతు ఒక అర ఎకరంలో కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రతి ప్రకృతి సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు రైతులు పాల్గొన్నారు

జేఈఈ మెయిన్స్ లో రేస్" విద్యార్థుల ప్రతిభ

.99.56 పర్సంటైల్ తో సత్తా చాటిన రేస్ విద్యార్థులు.

. కోదాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

:జేఈఈ మెయిన్స్ ఫలితాలలో స్థానిక రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో వరుసగా అద్భుతమైన ప్రతిభను కనబరిచి, ఉత్తమ ర్యాంకులు సాధించారు. సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ సెషన్1 ఫలితాలలో అకాడమీ విద్యార్థులు ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో మెరుగైన స్కోరు సాధించారు. కళాశాలకు చెందిన ముక్కా చరణ్ సాయి గౌడ్ 99.56 పర్సంటేల్ సాధించాడు.ఈ సందర్భంగా చైర్మన్ బాణాల వసంత రెడ్డి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ సంస్థ నుండి గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు ఎన్ఐటీ , ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో, జేఈఈ అడ్వాన్స్డ్ ప్రవేశాలకు అర్హత సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, ఒత్తిడి

లేని వాతావరణంలో కాన్సెప్ట్ ఆధారిత బోధన అందించడం ద్వారా ఈ విజయాలు సాధ్యమవుతున్నాయన్నారు.!!విద్యార్థుల కృషిని, అధ్యాపకుల అంకితభావాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఐఐటీ స్థాయికి చేర్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, సాంబశివరావు, సతీష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయిలోనే మెరుగైన విద్య అందించాలి

మునగాల ,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

:ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు అన్నారు.మునగాల మండల పరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి దేశవ్యాప్తం గా ఫిబ్రవరిలో మూడో తరగతి విద్యార్థులకు ప్రాథమిక అభ్యాసన అధ్యయనం పరీక్ష భాషా, గణిత, సామర్థ్యాల అమలుతీరు ప్రతిభ కనపరచాలన్నారు.వివిధ బోధనోపకరణ ద్వారా బోధన చేస్తున్న తీరును విద్యార్థులు ఆశించిన స్థాయిలో ప్రతిభ కనబరచడం పట్ల హర్షం వ్యక్తం చేసినారు. తెలుగు భాష బోధన అభ్యసన ప్రక్రియ లో

భాగంగా చదవటము, రాయటంతో పాటు విద్యార్థులకు పద్యాలు, తాత్పర్యాలు, వ్యాకరణాంశాలు అవగాహన కలిగి ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం సతీష్ కుమార్, ఉపాధ్యాయులు వక్కంతుల భరత్ బాబు పాల్గొన్నారు.

గ్రామం లో విద్యుత్ సమస్య పరిష్కారాన్ని కృషి

మునగాల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

:నరసింహులగూడెం గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని సర్పంచి కుంచం ఇందిరా నర్సయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతం లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ లో స్థానంలో నూతన స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. గ్రామస్థుల సహకారంతో గ్రామఅభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ సీతారాములు, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థుల తదితరులు పాల్గొన్నారు.

అనాధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ

మునగాల , ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

:మండల పరిధిలోని ముకుందాపురం అనాధాశ్రమంలో సిపిఎం నాయకులు కామ్రేడ్ చిలంచర్ల హరికిషన్ జన్మదినం సందర్భంగా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కంది బండ సత్యనారాయణ మాట్లాడుతూ హరి కిషన్ జ్ఞాపకార్థం జన్మదినం సందర్భంగా అనాధలకు ఒక్కరోజు ఆకలి తీర్చే విధంగా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో హరి కిషన్ ఎనలేని కృషి చేశారన్నారు. ఆశ్రమ నిర్వహణకు తమ వంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో హరికిషన్ మిత్ర మండలి నల్లపాటి నాగరాజు, సైదా, నారగాని వెంకన్న, ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పది మెరుగైన ఫలితాలపై ఉపాధ్యాయులకు సమావేశం

మునగాల ,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

:మండలంలో పదవ తరగతి ఫలితాలు మెరుగ్గా సాధించాలని తాసిల్దార్ సరితా పేర్కొన్నారు. మండల పరిషత్ పాఠశాలలోకలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయు లు పిల్లలకు ప్రత్యేక తరగతులను తీసుకొని సబ్జెక్టు ఉపాధ్యాయుల తో విద్యార్థులలోని లోపాలను గుర్తించి వాటి మెరుగుకై కృషి చేయాలని కోరారు .జిల్లాలో మునగాల మండలం ముందంజలో ఉండాలని సూచించారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ సబ్జెక్టు ఉపాధ్యాయులతో అభ్యాస దీపికలను బాగా విద్యార్థులచే అభ్యసన చేయించి ఉత్తమ ఫలితాలను పొందేలా కృషి చేయాలని తెలియజేశారు. విద్యార్థులకు స్టడీ అవర్లో స్నాక్స్ అందించాలని తెలిపారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి పాఠశాలలో ప్రేరణ పై పోటీ పరీక్షల నిర్వహించి ప్రతి పాఠశాల ఒక బాలికను ఒక బాలురను జిల్లాకు పంపించవలసినదిగా తెలియజేశారు.ఈ సమావేశంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ,ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు నేలమర్రి, ముకుందాపురం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు టి ఎస్ ఎం ఎస్ ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కేసిఆర్ జన్మదినోత్సవ వేడుకలు

నడిగూడెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

: మండల వ్యాప్తంగా కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల సాయిబాబా మందిరంలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కెసిఆర్ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కెసిఆర్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్ల నర్సిరెడ్డి, కరివిరాల సర్పంచ్ మారోజు పార్వతమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్, కార్యదర్శి కాసాని సతీష్, యూత్ నాయకులు మేకల వీరబాబు, వార్డు సభ్యులు దున్న మనీషా, పోలబోయిన విజయ, కాసాని శైలజ, టిఆర్ఎస్ నాయకులు అనంతల ఆంజనేయులు, దున్న సుధాకర్, నూనె నాగన్న, అనంతల మహేష్, పోలంపల్లి వెంకన్న, బోల్లం శ్రీనివాస్, వల్లెప్ శ్రీనివాస్, ఆర్ఎంపి సైదులు, నక్క సైదులు, ఎస్ కే జలీల్, కురాకుల కృష్ణమూర్తి, మేకల గంగరాజు, కాసాని ఉపేందర్ ,దున్నా రవి, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు ,పార్టీ కార్యకర్తలు మురళీకృష్ణ, ఎస్ కే జానీ, తంగెళ్ళ మహేష్, అనిల్ బడుగుల వెంకటేష్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం బోనస్ విడుదల

నడిగూడెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

:జిల్లాలో వానాకాలం సీజన్ కు సంబంధించి సన్న రకం ధాన్యానికి బోనస్ ప్రభుత్వము విడుదల చేసింది. క్వింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సోమవారము వానాకాలం సీజన్ కు సంబంధించి బోనస్ విడుదల చేశారు. రైతుల ఖాతాల్లో జమ చేశారు. వానాకాలం సీజన్ బోనస్ జమ కావడంలో ఆలస్యం జరిగింది. దీంతో రైతులు కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 43.19 కోట్లు బోనస్ మంజూరు కాగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. పెండింగ్ బోనస్ పైకం సాధ్యమైనంత తొందరలో మంజూరు చేస్తామని పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో 49,100 రైతులు ఉన్నారు. 2,36,830 ఎంటీలు కొనుగోలు చేశారు. రూ.118.41 కోట్లు బోనస్ చెల్లించాల్సి ఉంది. కానీ రూ.116.67 కోట్లు బోనస్ మంజూరు అయింది. రూ. 1.72 కోట్లు చెల్లించాల్సి ఉంది. త్వరలో మంజూరు చేస్తామని సంబంధిత శాఖ అధికారులు తెలిపారు.

గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన

నడిగూడెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

:నడిగూడెం మండల కేంద్రంలో నిర్మించ నున్న ప్లాస్టిక్ వేస్టేజ్ మేనేజ్మెంట్ గోడం నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలమును పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ హర్ష నడిగూడెం తహసిల్దార్ రామకృష్ణారెడ్డి తో కలసి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్మాణ పనులను వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.వారి వెంట ఎంపీఓ విజయలక్ష్మి ,ఆర్ఐ లు గోపాలరావు,మల్సూర్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,జిపిఓ కోటయ్య,రెవెన్యూ అధికారులు

పేరూరు దేవాలయ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

హాలియా ప్రభాతవార్త ఫిబ్రవరి 17

పేరూరు శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు మంగళవారం అనుముల మండలం పేరూరు గ్రామంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శివాలయాన్ని దర్శించారు అనంతరం ఆలయచైర్మన్ రెక్కల కొండారెడ్డి దేవాలయం ముందు భాగం కోనేరు ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే స్పందిస్తూ కోనేరు ఏర్పాటుకు తప్పక కృషి చేస్తారని వారికి హామీ ఇచ్చారు అంతకు ముందు దేవాలయ పాలకవర్గం అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేలకు స్వాగతం పలికారు అనంతరం ఘనంగా సత్కరించారు అదేవిధంగా అక్కడ నిర్వహిస్తున్న ఆట పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు అదే విధంగా రిమ్మలపూడి రామకృష్ణ దంపతుల బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమాన్ని పరిశీలించి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వ్యాపారవేత్త చిట్టిపోలు యాదగిరి ఆలయ మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెక్కల రామకృష్ణారెడ్డి రామాంజి రెడ్డి ఈదయ్య కొండూరు శోభన్ బాబు సాంబయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

నిరాహారదీక్షకు బయలుదేరి వెళ్లిన కల్లుగీత కార్మిక సంఘం నాయకులు

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న నిరాహార దీక్షకు మద్దతు తెలుపుటకు బయలుదేరి వెళ్లిన అనుముల మండలంలోని కల్లుగీత కార్మిక సంఘం నాయకులు. ఈ సందర్భంగా మండల గౌరవ అధ్యక్షుడు కాట్నం యాదగిరి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చనందున హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్ష నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల సంఘం నాయకులు ఉపాధ్యక్షులు కాసాని సత్తయ్య గౌడ్, వెంకన్న గౌడ్, కాట్నం నవీన్ గౌడ్, కాట్నం సైదయ్య గౌడ్, కాట్నం రామయ్య గౌడ్, కాట్నం వెంకటయ్య గౌడ్, కాట్నం బక్కయ్య గౌడ్, వడ్డగోని గోవిందు గౌడ్, చెదురువెల్లి వెంకయ్య గౌడ్, కాకునూరి సైదయ్య గౌడ్, చెదురువెల్లి లక్ష్మయ్య గౌడ్, కాట్నం కోటేష్ గౌడ్, కాట్నం సైదులు గౌడ్, కాట్నం లక్ష్మయ్య గౌడ్, ఐతగోని శేఖర్ గౌడ్ తదితర కల్లుగీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భగత్

గుర్రంపోడు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

:గుర్రంపోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ గుర్రంపోడు మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, రక్తదాన శిబిరంలో నోముల భగత్ కుమార్, నాగులవంచ నరసింహారావు, పలువురు నాయకులు పాల్గొని రక్తదానం చేశారు అనంతరం కేక్ కట్ చేసి సీట్లు పంచుకొని జన్మదిన వేడుకలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ, సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు

బట్టుగూడెం శివాలయంలో భక్తులకు సేవలు అందించిన విద్యార్థులు

పెద్దవూర ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

బట్టు గూడెం గ్రామంలో శివాలయం దగ్గర భక్తులకి సహాయంగా పిఎంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు వాలంటరీ సర్వీస్ అందించారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచటం భక్తులను క్రమ సంఖ్యలో పంపించడం భోజన సమయంలో వడ్డించటం తదితర పనులను స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు సేవలందించారు. గ్రామస్తులు, గ్రామ సర్పంచ్ కుతాటి సంధ్య కోరిక మేరకు విద్యార్థులు వాలంటరీ సర్వీస్ అందించారు. వీరితోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ కెప్టెన్ శివరాం విద్యార్థులతో కలిసి పని చేశారు. గ్రామస్తులు భక్తులు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను అభినందించారు.

అధునాతన వ్యవసాయ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

హాలియా ప్రభాతవార్త ఫిబ్రవరి 17

అధునాతన వ్యవసాయ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ సమయం తక్కువ లేబర్ సమయానికి అనుగుణంగా వ్యవసాయ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా రైతులకు లాభం చేకూరుతుందన్నారు అదేవిధంగా టెక్నాలజీ పై రైతులకు అవగాహన కల్పించారు పద్ధతులను పాటించి సాధించడం కోసం వైఎస్ శాఖ సబ్సిడీ పరికరాలు అందజేస్తుందన్నారు తద్వారా రైతులు పాటించి అధిక దిగుబడును పొందవచ్చు అన్నారు 50!! సబ్సిడీ అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సజ్జల రఘుపతి రెడ్డిసర్పంచులు ఉప సర్పంచులు మార్కెట్ డైరెక్టర్లు వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత వివిధ మండలాల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు సోదరులు పాల్గొన్నారు

సోలార్ మోడల్ విలేజ్ గా అనుముల గ్రామంఎంపిక

సిఎండి ముష్రఫ్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

హాలియా ప్రభాతవార్త ఫిబ్రవరి 17.

మోడల్ విలేజిగా అనుములను ఎంపిక చేశామని ఈ గ్రామంలో పూర్తిస్థాయి సౌర విద్యుత్ అందించేందుకు 44.94 కోట్ల రూపాయలను మంజూరు చేశామని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు మంగళవారం సోలార్ వినియోగం వినియోగంపై హాలియాలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో 81 గ్రామాలు సోలార్ విద్యుదీకరణ ఎంపిక చేయబడ్డాయని అందులో అనుముల గ్రామం ఒకటి అన్నారు దానికి గృహ జ్యోతి వినియోగదారులకు రెండు కిలో వాట్స్ సోలార్ ఛానల్ బిగించనున్నారు ఇది పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని అనుములలో ఆరు వందల తొమిది మంది విద్యుత్ వినియోగదారులకు ఈ పథకం వర్తిస్తుందని అదేవిధంగా ఉచితంగా అందించబడుతుందని రైతు వాడుకోగా మిగిలిన విద్యుత్తుకు ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుంది అన్నారు రాష్ట్రం మొత్తంలో 51 గ్రామాలకు గాను 944 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ టీఎస్ రెడ్ కో అనిలా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అంకతి సత్యం ఎడి తిరుపతయ్య ఏఈ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు

నాగార్జున సాగర్ వార్త

ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

త్రిపురారం, ఫిబ్రవరి 17. ప్రభాతవార్త:.

బారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రంలో బైరం లక్ష్మీ కృష్ణ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన పలువురు వక్తలు స్వరాష్ట్ర సాధనలో కెసిఆర్ అహింస పద్ధతిలో తన జీవితాన్నే పణంగా పెట్టి నిరాహార దీక్ష చేపట్టి 14 ఏళ్ల పోరాడి కేంద్రం మెడలు వచ్చి సాధించిన తెలంగాణ ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ సాధనకు ఎంతో కృషి చేశారన్నారు. రాజకీయాలకతీతంగా తెలంగాణ హక్కులతో పాటు అభివృద్ధి కొరకు అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బారాస మండల నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి బైరం కృష్ణ, జంగిలి శ్రీనివాస్, కలకొండ వెంకటేశ్వర్లు, బొల్లం సైదులు,నగిరి వెంకన్న, మాజీ సర్పంచ్ హనుమంతు, వనజ, సత్యనారాయణ తదితరులున్నారు. అదేవిధంగా కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో వార్డు సభ్యులు చింతకాయల యాదయ్య అంగన్వాడీలోని చిన్నారులకు కుర్చీలను బహుమతిగా అందజేశారు

ఆర్థిక సహాయం అందజేత

పెద్దవూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని పులిచర్ల గ్రామానికి చెందిన పోషవోని చంద్రయ్య కుమారుడైన పోషవోని సైదులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న "గ్రామ పంచాయతీ పాలకవర్గం మంగళవారం ఆ కుటుంబానికి రూ. 6వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావత్ ప్రమీల, శ్రీకాంత్ , ఉప సర్పంచ్ దేవన బోయిన సత్యం , గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వీరబోయిన షామిని వెంకటయ్య, బుడిగ పాక లక్ష్మయ్య, బుడిగపాక సత్యనారాయణ, వీరబోయిన అంజి, కంభంపాటి అంజి, ఆకనబోయిన రాము, బొడ్డుపల్లి రామలింగం, మోర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి రథోత్సవం

మర్రిగూడ, ఫిబ్రవరి 17: ప్రభాతవార్త

మర్రిగూడ గ్రామంలోని శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు స్వీకరించారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తి పారవశ్యం నెలకొంది. వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి రథం గ్రామ వీధుల్లో ఊరేగింపుగా సాగింది. మహిళలు హారతులు ఇచ్చి స్వామివారిని ఆహ్వానించగా, యువకులు రథాన్ని లాగుతూ భక్తి శ్రద్ధలు చాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ పోనుగోటి విజయరామారావు, మాజీ బాలల హక్కుల కమిషన్ సభ్యులు పోనుగోటి అంజన్ రావు, ఉప సర్పంచ్ మహేశ్వరం రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు పాల్వాయి అనిల్ రెడ్డి, దంటు జగన్, యరగండ్లపల్లి సర్పంచ్ వల్లం సంతోష్ యాదవ్, అజిలాపురం సర్పంచ్ రొక్కం భాస్కర్

రెడ్డి, సరంపేట సర్పంచ్ నక్క రాములమ్మరవి, గ్రామ పెద్దలు పోనుగోటి రవీందర్ రావు, హేమెందర్ రావు, వంశీచంద్ రావు, శ్రీనివాస్ రావు, బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు పిట్టల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బచ్చు రామకృష్ణ, చెరుకు శ్రీరామ్ గౌడ్, కొలుకులపల్లి యాదయ్య, రాపోలు యాదగిరి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పగడల లింగయ్య, కనగోని శంకర్ యాదవ్, పంతంగి లక్ష్మీపతి గౌడ్, శ్రీపతి రావు, చేలాగోని స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్, పురోహితులు ఎల్వి శర్మ, సాయినాథ్ శర్మలు బ్రహ్మోత్సవాలకు సహకరించిన గ్రామ పెద్దలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. రథోత్సవానికి విచ్చేసిన భక్తులకు, గ్రామ ప్రజలకు ఆలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

గట్టుప్పల్‌లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు

మర్రిగూడ /గట్టుప్పల్, ఫిబ్రవరి 17:

ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర సాధకులు, తొలి ముఖ్యమంత్రి, జాతిపిత మాన్య శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా గట్టుప్పల్ మండల కేంద్రంలోని చౌరస్తాలో గ్రామ శాఖ అధ్యక్షులు బండారు చంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర చరిత్రాత్మక మని, రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిర స్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తేరట్పల్లి మాజీ ఎంసీపీటీసీ గొరిగె సత్తయ్య, అంతంపేట గ్రామశాఖ అధ్యక్షులు అయితరాజు హనుమంతు, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పున్న కిశోర్, చిలుకూరి అంజయ్య, పున్న ఆనంద్, జూలూరి పురుషోత్తం, కర్నాటి వెంకటేశం, బావండ్ల శ్రీనివాస్, నారని జగన్, బిపిఎల్, కర్నాటి అబ్బయ్య, నేలంటి వెంకటేశం, పిశికె రాంబాబు, గుర్రం యాదయ్య, పెదగాని శీను, వావిళ్ళ వెంకటేశం, రవ్వ నవీన్, కుకుడాల వినోద్, దుబ్బాక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి కేసీఆర్ గారికి దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.

గ్రామాల ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం

చండూరు రూరల్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:

చండూరు మండలంలో ఇటీవ ఎన్నికైన ఉపసర్పంచ్,వార్డు సభ్యులకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.యాదగిరి అధ్యక్షతన మంగళవారం మొదటి విడతలో 9 గ్రామాల ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్య క్రమంలో పంచాయతీ రాజ్ యాక్ట్ 2018 ముఖ్యం శాలు, గ్రామ పంచాయితీ విధులు, గ్రామసభలు, సమావేశంలు పారిశుధ్యం నిర్వహణ, వనమహోత్సవం, వీధిదీపాల నిర్వహణ, రక్షి త మంచినీటి నిర్వహన, గ్రామ ఆదాయ వ్యవహారాలు, గ్రామ పంచాయతి సామజిక తనిఖీ,ఆడిట్,సర్ చార్జీలు,ఉపాధిహామి పథకం లేఅవుట్, బిల్డింగ్ పర్మిషన్లు, జనన, మరణ, వివాహ నమోదు,

గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ, టాక్స్‌లు, నాన్‌టాక్స్‌లు, మొదలగు అంశాల పై శిక్షణ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యాదగిరి మాట్లాడుతు శిక్షణ కార్యక్రమం 5 రోజులు ఉంటుందని,అందరూ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం పరుచుకోవాలని,గ్రామాలను అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంచాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో శిక్షకులుగా సంధ్య, రాజేందం రెడ్డి, గీతాంజలి, శ్రీకాంత్, ఇంఛార్జ్ ఎంపీవో కోటయ్య,పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రత్యేక పూజలు..

నిండు నూరేళ్ల కేసిఆర్ ఆరోగ్యంగా ఉండాలంటూ మొక్కులు.....

రాజాపేట ఫిబ్రవరి 17 ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపితగా పిలువబడుతున్న కెసిఆర్ నిండు నూరేళ్లు ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని వేడుకుంటూ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ మంగళవారం రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ కేసీఆర్ పేరున గోత్రనామ అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పక్షాన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ను నంగునూరు రాజు చేనేత శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రాజపేట పట్టణ అధ్యక్షులు వీరేశం, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, సర్పంచ్ జన్నపల్లి బాలరాజు రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మీడియా కన్వీనర్ గంధమల్ల సురేష్, బబ్బూరి రవీంద్రనాథ్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి, మొలుగు సోమలింగం, పిఎసిఎస్ వైస్ ఎంపీపీ కాకల్ల ఉపేందర్, మాజీ ఎంపీటీసీ బోగ హరినాథ్, గుంటి మధుసూదన్ రెడ్డి, కూతురు లింగం , ఆర్టీసీ నర్సిరెడ్డి, కుర్రారం సర్పంచి బొడ్డు భాస్కర్, మేక వెంకటేశ్వర రెడ్డి, మంత్రాల సుమన్,, కటికం వెంకటేశం, బిల్లకుదురు రాజు, సంధుల వెంకన్న, అంకతి సుదర్శన్, కోయ బాలరాజు, సగ్గ ఆంజనేయులు, గొల్ల రాజయ్య, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, మర్ల నాగరాజు తదితరులు ఉన్నారు. పండుగ వాతావరణంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుగగా రాజపేటలో టిఆర్ఎస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనగా జరుపుకున్నారు. తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసుకు సన్మానం

చండూరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:

చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులును మంగళవారం హనుమాన్ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త బోయపల్లి హను మంతు శాలువాతో సన్మానించారు. అనంతరం చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా చండూరు మున్సి పాలిటీని అత్యధిక నిధులతో అభివృద్ధి చేస్తానని అన్నారు.తన మీద నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి సుబ్బయ్య వడ్డేపల్లి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి17.ప్రభాతవార్త:

కొండమల్లెపల్లి పట్టణంలో తెలంగాణ జాతిపిత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దాస్రు నాయక్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు.స్వీట్లు పంపిణి చేసి,కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.పదేళ్ల కాలంలో సిఎంగా కెసిఆర్ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను వివరిస్తూ,ఆయన మళ్లి సిఎంగా రావాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ చైర్మన్ కేసాను లింగారెడ్డి,యువజన విభాగం మండల అధ్యక్షులు,సర్పంచ్ రమావత్ తులసిరామ్,రమావత్ దీప్లానాయక్, మాజీ ఎంపీటీసీలు శంకర్ నాయక్, పాండు. రమావత్ రమేష్ నాయక్, ఇస్లావత్ అభిషేక్ నాయక్,పెద్దశెట్టి సత్యనారాయణ, వరికుప్పల పాండు,తోటపల్లిశ్రీను,దాచేపల్లి నరేందర్, ముడిగా శేఖర్‌యాదవ్, తోటపల్లి వెంకటేష్(నాని), రజనీకాంత్, వెంకటేష్, హబీబ్, ఇలియాజ్,పంగ రాములు,తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ అభివృద్ధికి వార్డు సభ్యులు కృషి చేయాలి

తుర్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త గ్రామ పంచాయితీ అభివృద్ధికి ఉపసర్పంచులు, వార్డు సభ్యులు కృషి చేయాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీలను అభివృద్ధి పరిచే అనేక అంశాల గురించి నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామానికి వచ్చే నిధులతో చేయవలసిన అభివృద్ధి పనుల గురించి ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్స్ శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. 17 గ్రామాలకు చెందిన 120 మంది హాజరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ,మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, ఎండి అల్తాఫ్ ,పవన్ కుమార్ ,గణేష్ ,జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

ఉద్యమాల తెలంగాణను ఉజ్వల తెలంగాణగా మార్చిన ఘనత కేసిఆర్‌దే

కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్

కట్టంగూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త, తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు 72 జన్మదిన వేడుకలు మంగళవారం కట్టంగూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమేనా అనే అనుమానాల మధ్య.. ఒక్కడంటే ఒక్కడే తెలంగాణ వస్తది, అది బంగారు తెలంగాణగా మారుతదని నమ్మిండన్నారు. ఉక్కు సంకల్పం కలిగిన ఆ ఒక్కడే.. కేసీఆర్ అని ఉద్యమాల తెలంగాణను పదేళ్లలోనే ఉజ్వల తెలంగాణగా మార్చి, దేశానికే తలమానికంగా నిలిపిన ధీరుడు కేసీఆర్. తెలంగాణ ప్రజలు మరవని పేరు చెరగని గుర్తు కెసిఆర్ అని ముమ్మాటికి తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని, ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ గౌడ్, మాజీ

వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్, మంగదుడ్ల వెంకన్న, బీరెల్లి ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జానీ పాషా, చౌగోని జనార్దన్ గౌడ్, పోగుల నరసింహ, అంతటి శ్రీనివాస్, రాచకొండ యాదయ్య, అంతటి నగేష్, పోగుల అంజయ్య, సత్యనారాయణ చారి, గాదెపాక కన్నయ్య, పులిగిల్ల వెంకన్న, బొల్లెద్దు యాదయ్య, మేడి రాములు తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశాల్లో కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

కట్టంగూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త,

ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు తప్పని సరిగా కల్పించాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కట్టంగూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మీరాసాహెబ్ గూడెం లో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఆమె మంగళవారం పరిశీలించి సమస్యలను కూలీలను అడికి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు హాజరవుతున్న కూలీలకు మంచినీరు, నీడ, ప్రథమ చికిత్స సౌకర్యాలు అందుబాటులో ఉంచడంతో పాటు పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ అభివృద్ధికి ఉపాధిహామీ పనులు కీలకమని, చెరువుల పునరుద్ధరణ, రహదారి మరమ్మతులు, పచ్చదనం పెంపు వంటి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, పంచాయతీ సిబ్బంది కానుగు వెంకటేశం తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ పీస్ ఐకాన్ అవార్డు అందుకున్న డా. మట్ట చెన్నయ్య

నార్కట్ పల్లి ప్రభాత వార్త ఫిబ్రవరి 17

ఇంటర్నేషనల్ సోషల్ జస్టిస్ డే అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా చెన్నైలోని టి నగర్ సోషల్ క్లబ్లో ది అమెరికన్ యూనివర్సిటీ ప్రముఖ శాస్త్రవేత్త ఏ యూ జి పి యూఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు చీఫ్ రెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మధు కృష్ణన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ పీస్ సమ్మిట్ లో మట్ట ఎల్లయ్య గౌడ్ అంజలి ట్రస్ట్ చైర్మన్ మరియు శ్రీ కృష్ణవేణి హై స్కూల్ కరస్పాండెంట్ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్,వివిధ రంగాలలో ప్రముఖులు ఈ సమ్మిట్ లో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్ ను పీస్ ఐకాన్ అవార్డుతో ది అమెరికన్ యూనివర్సిటీ వారు సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట చెన్నయ్య గౌడ్

మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో తమ ట్రస్టు ద్వారా మరికొంతమంది తల్లిదండ్రి లేని విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తామని, అదేవిధంగా సస్టైనబుల్ డెవలప్మెంట్ మరియు శాంతి సోషల్ జస్టిస్ విభాగంలో మా సంస్థ మరింత కృషి చేస్తుందని తెలియజేశారు. తమ సేవలను గుర్తించి అవార్డు బహుకరించిన ది అమెరికన్ యూనివర్సిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. డాక్టర్ మట్ట చెన్నయ్య కు అవార్డు లభించడం పట్ల ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు,మండల ప్రముఖులు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కట్టంగూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త,

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో పలస అంజయ్య జ్ఞాప కార్థం వారి కుమారుడు పలస రాంబాబు సునీత దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్ మాట్లాడుతూ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన గర్భిణీలకు, రోగులకు, బంధువులకు సుమారు 100 మందికి భోజన వసతి కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి జమున, లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ పోగుల రాములు, సభ్యులు గోషిక ఉమాపతి, ఆకుల సోమేశ్వర్, శ్రీపాద నందకుమార్, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు ఉన్నారు.

అమవాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 17

మాఘమాసము అమావాస్య సందర్భంగా మాండ్ర కక్కిరేణి శివార్లలో నైలవై ఉన్న శ్రీశ్రీ ఉత్తర గిరి కరుణా లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నార్ల గుట్టలో అర్చకులు ఉత్తర పల్లి నరసింహ చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పూజ కార్య క్రమాలలో భాగంగా స్వామి వారికి పంచామృత అభిషేకం, పసుపు, కుంకుమ, గంధ పుష్పాలతో అలంకరించి స్వామి వారికి అష్టోత్తర శతనామావళి పూజ అర్చనలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మాండ్ర,కక్కిరేణి, ఉత్తటూర్, పిల్లిగూడెం, గ్రామాల నుండే గాక దూర ప్రాంతాల నుండి చేరువుగట్టుకు వెళ్లే భక్తులు ముందుగా ఇక్కడ దర్శంచేసుకొని రాత్రికి చెర్వుగట్టులో నిద్రకు వెళుతున్నారు. హైద్రాబాద్, పఠాన్ చెరువు, నిజామాబాద్, జీడిమెట్ల తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్

చిట్యాల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మున్సిపాలిటీలోని 12వ వార్డుకు చెందిన పిల్లుట్ల వీరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్ వీరయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నీవల్ల అర్పించారు. కుటుంబ సభ్యులు పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మధు ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, రేముడాల లింగస్వామి, జిట్టా చంద్రకాంత్, పోషబోయిన నరసింహ, ఎడ్ల సతీష్, దామనూరు అశోక్, జిట్టా సాయిలు తదితరులున్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

చిట్యాల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు చిట్యాల లో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కనకదుర్గ దేవాలయం కూడలిలో కేక్ కట్ చేశారు. కౌన్సిలర్ షబానా, మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, కల్లూరి మల్లారెడ్డి, కూరెళ్ళ లింగస్వామి, మెండె సైదులు, బొబ్బల శివశంకర్ రెడ్డి, పోలేపల్లి సత్యనారాయణ, జిట్టా శేఖర్ తదితరులున్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందచేత

చిట్యాల, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు లైన్స్ క్లబ్ చిట్యాల ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ నల్లగొండ చార్టెడ్ ప్రెసిడెంట్ ఏదుల అంజిరెడ్డి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ను అందజేశారు. పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను స్టేషనరీ వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, చిట్యాల క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జనగాం రవీంద్ర గౌడ్, రేగులగడ్డ నరసింహ గౌడ్, కోశాధికారి కొలోజు శ్రీకాంత్, పాటి మాధవరెడ్డి జూలకంటి వేణుగోపాల రెడ్డి, కంభంపాటి సతీష్, కోనేటి ఎల్లయ్య, వరకాంతం భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

సాధారణ ప్రసవాలను పెంచాలి : జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

కనగల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, పర్వతగిరి ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య ఉప కేంద్రంలోని రిజిస్టర్లను, మందుల స్టాక్, స్టోర్, మరుగుదొడ్లు, పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో అన్ని రికార్డులను సరిగా నిర్వహించాలని, మందుల స్టాక్ రిజిస్టర్ ను అప్డేట్ చేయాలని, గర్భిణీ స్త్రీలకు ప్రతినెల నిర్వహించే పరీక్షలను సక్రమంగా నిర్వహించి ప్రసవ సమయానికి ప్రసవం జరిగేలా చూడాలని చెప్పారు. ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను పెంచాలని, పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆస్పత్రిలోని మరుగుదొడ్లు తనిఖీ చేశారు. మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించిన సందర్భంగా ఆయా మందుల వివరాలను, వాటి అందుబాటును, అడిగి తెలుసుకున్నారు. కాగా ఆరోగ్య ఉప కేంద్రం భవనం పై పెచ్చులు ఊగుతూ న్నాయని, మరమ్మతులు చేయించాలని జిల్లా వైద్య

ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి , డాక్టర్ కృష్ణవేణి,జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మెడికల్ అధికారి రామకృష్ణ, ఎం ఎల్ హెచ్ పి ఊర్మిల, ప్రియదర్శిని, ఆశ, ఏఎన్ఎంలు, తదితరులు ఉన్నారు.

ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్.

నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త .ఫిబ్రవరి 17 మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి బి. సుదర్శన్ రెడ్డి ఓటరు జాబితా సవరణలో భాగంగా స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్వోలు ఏఈఆర్ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఈఆర్వోలు ,ఏఈఆర్ఓ లతో ఇదే అంశంపై సమీక్షించారు. ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ లో భాగంగా ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎక్కడైనా బిఎల్వోలు ఖాళీ ఉన్నట్లయితే తక్షణమే భర్తీ చేయాలని చెప్పారు. అంతేకాక ఈ విషయంపై ఈఆర్వోలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకురావాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై సమీక్షిస్తూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి

సారించాలని చెప్పారు. పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి రావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు, ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.బిఎల్ఓ సూపర్వైజర్ల సహాయంతో ఇంటింటి సర్వే వేగవంతం చేయాలని, అన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇంచార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, ఆర్టిఓలు శ్రీదేవి, రమణారెడ్డి, స్పెషల్ ఈఆర్వో వెంకటేశ్వర్లు,నల్గొండ తహసిల్దార్ పరుశురాం, తదితరులు హాజరయ్యారు.

నల్గొండలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నల్లగొండ.ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు 72 వ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో ఘనంగా వేడుకలు నిర్వ హించారు.పెద్ద ఎత్తున హాజరైన నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానుల హర్షధ్వానాల మధ్య నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ కెసిఆర్ జన్మదినము అంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఒక పండుగని,అకుంఠిత దీక్షతో పోరాటం కొనసాగించి, ప్రాణాలకు సైతం వెరవక ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని,సాధించిన పోరాట యోధుడని, తెలుగు జాతి పిత అని కొనియాడారు. రాదే రాదనుకున్న తెలంగాణను తీసుకొచ్చి, వ్యవసాయ విద్యుత్, ఐటీ రంగాల్లో అభివృద్ధి సాధించడమే కాకుండా, యువతకు ఉద్యోగాల కల్పనలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి కొరకు, కాలేశ్వరం లాంటి ప్రాజెక్టులు, రైతుబంధు రుణమాఫీ, వృద్ధులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కేసిఆర్ కిట్ లాంటి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలుపరచి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, గత రెండున్నర సంవత్సరాలుగా

కాంగ్రెస్ హయాంలో. అభివృద్ధి ఆగిపోయిందని సంక్షేమం అటకెక్కిందని రైతులు ఉద్యోగులు మహిళలు పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని.. సంబంధ వర్గాల వారు మళ్లీ కేసీఆర్ రావాలని కేసీఆర్ ప్రభుత్వమే కావాలని కోరుకుంటున్నారని అన్నారు.. వారు మంచి ఆయురారోగ్యాలతో మళ్లీ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాలని, తెలంగాణ ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా వారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ నల్లగొండ ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేస్తున్నామని అన్నారు. అంతకుముందు ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రివద్ద నగర అధ్యక్షులు బోనగిరి దేవేందర్ రోగులు వారి బంధువులకు ఆల్పాహారం కెసిఆర్ జన్మదిన సందర్భంగా అందజేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, చీరా పంకజ్ యాదవ్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి,మాజీ ఆర్.ఓ మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా, కంచనపల్లి రవీందర్ రావు, లొడంగి గోవర్ధన్ నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ నల్గొండ పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి, సింగం రామ్మోహన్, అభిమన్యు శ్రీనివాస్ బక్క పిచ్చయ్య, మారగోని గణేష్ కార్పొరేటర్ లు గోపగోని స్వాతి రాజశేఖర్, పెరిక యాదయ్య దొడ్డి రమేష్, రత్నగిరి శ్రీనివాస్ కుందూరు ప్రవీణ్ రెడ్డి, రావుల శ్రీనివాసరెడ్డి గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, అక్కినేపల్లి కన్నారావు,సయ్యద్ జాఫర్, జమాల్ ఖాద్రి, అన్వర్ బొజ్జ వెంకన్న అప్జల్, పున్న వెంకన్న,మురిశెట్టి నాగేశ్వర్ రావు కాసం శేఖర్ గుండబోయిన జంగయ్య,గంజి రాజేందర్ బడుపుల శంకర్ వనపర్తి నాగేశ్వరరావు కందుల లక్ష్మయ్య, సింగం లక్ష్మి కొండ్ర స్వరూప మర్రి రేణుక కంచర్ల విజయ, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయన నాగార్జున, కంకణాల వెంకటరెడ్డి, తో పాటు పలువురు సర్పంచులు నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ .

నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త .ఫిబ్రవరి 17 మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఎస్డీఎస్ , ఆర్ ఆర్ మరియు ల్యాండ్ అక్విజిషన్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అన్ని సాగునీటి ప్రాజెక్టుల , లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిని విభాగాల వారీగా పరిశీలించి, భూసేకరణ, పునరావాసం (ళి ళి), పరిహారం చెల్లింపులు వంటి అంశాల్లో పెండింగ్ విషయాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా నిబంధనల ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టులు పూర్తికావడం ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని, రైతులకు లబ్ధి చేకూరేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆర్ ఆర్ కాలనీలలో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించాలని, పునరావాసం పొందిన కుటుంబాలకు అవసరమైన సదుపాయాలు అందించాలని చెప్పారు.ప్రతి వారం పురోగతి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించిన కలెక్టర్, నిర్దేశించిన గడువుల్లో పనులు పూర్తి చేయాలని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే సమన్వయం మరియు బాధ్యతాయుత వైఖరి అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్ డి ఓ లు స్పెషల్ కలెక్టర్ లు, తహసీదారులు, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

పెద్ద అడిశర్లపల్లి,17 ఫిబ్రవరి ప్రభాతవార్త:

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఉమ్మడి పీఏ పల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెల్గురి వల్లపు రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు,ప్రజలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖను మార్చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు, తెలంగాణకు మార్గదర్శి జాతిపిత కెసిఆర్ అని ఆయన వివరించారు తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు స్థిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు, సమాజంలో అన్ని వర్గాలు కేసీఆర్ ప్రభుత్వం ఆయాంలోని లబ్ధి పొందాము అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచులు కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాయన బోయిన శీను, ఆడెపు నగేష్, మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, మండల నాయకులు గణపురం శంకర్, కృష్ణారెడ్డి, మాద సుధాకర్ గౌడ్, దీపావత్ నరేందర్, నారాయణదాసు వెంకన్న, పేర్ల నాగేంద్రబాబు, చిలుముల అనిల్, తాళ్ల విష్ణు, రామావత్ శీను, పేర్ల రవి, ధర్మపురం కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

అఖండ జ్యోతిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

బీబీనగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

తెలంగాణ తోలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బీబీనగర్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ మాల్లాగారి భాగ్యలక్షి మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పాల్గొన్ని కెక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని భువనగిరి నియోజకవర్గ ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాల్లాగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.యాదాద్రి లక్షి మ నరసింహస్వామి అఖండ జ్యోతిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిశ్రీ లక్షి మ నృసింహ స్వామి వారి 32 వ అఖండ జ్యోతి యాత్ర మంగళవారం బీబీనగర్ కి చేరుకోవడంతో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి స్థానిక బిఆర్ఎస్

నాయకులతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, చెంగల వెంకట కిషన్ రావు, మాల్లాగారి భాగ్యలక్షి మ శ్రీనివాస్, గాదె కవిత నరేందర్ రెడ్డి, పిట్టల ఆశోక్, మండల అధ్యక్షులు రచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కొమురె శ్రీకాంత్, చింతల నాగలక్షి మ లక్షి మనారాయణ, బద్దం అంజయ్య, ఉపసర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, వార్డు సభ్యులు దేవరుప్పల పృధ్వీరాజ్, ఆకుల దివ్య సాయి కుమార్, నాయకులు వాకిటి బస్వరెడ్డి, గుంటిపల్లి లక్షి మనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, పంజాల బాలరాజు, జక్కినగేష్, వంగరి పరాకుశం, పెరబోయిన నరేష్, టంటం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించాలి

సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు

భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి17 ,ప్రభాతవార్త

:మండల పరిధిలోని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే కార్మికులకు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో జూనియర్ అసిస్టెంట్ చంద్రకళకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గత ఏడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత ఏడు నెలలుగా వేతనాలు రాకుంటే కుటుంబాలు ఎలా గడుస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు మరి కొన్ని గ్రామపంచాయతీలో 10 నెలల వేతనం రాక అప్పుచేసి

కుటుంబాలను పోషించుకుంటూ గ్రామంలో పారిశుధ్యం చేయాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న వేతనాలను కార్మికులకు వెంటనే చెల్లించాలని కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని లేకుంటే కార్మికులకు పెండింగ్ వేతనాలు వచ్చే వరకు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఈనెల 23న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

హాలియా, ప్రభాత వార్త, ఫిబ్రవరి 17:

ఈనెల 23వ తేదీన శ్రీ సంత్ సేవాలాల్ మహా రాజ్ 287వ జయంతి ఉత్సవాలను హాలియా పట్టణంలోని బంజారా భవన్లో నిర్వహిస్తున్నామని, జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగర్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం హాలియా గెస్ట్ హౌస్ లో వివిధ గిరిజన సంఘాల నాయకుల తో సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం కోసం సమావేశం నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల ఆఱాధ్యా దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న రమావత్ బీమా నాయక్ ధర్మీబాయి పుణ్య దంపతులకు ఐదవ సంతానం కలిగి 12వ ఏటనే మేరమ్మ అమ్మవారి భక్తునిగా మారి దైవాంశభూతునిగా తన ఆధ్యాత్మిక శక్తితో బంజారాలను ఏకం చేసి దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితమే రాయలసీమ, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాలలో విశేషంగా సంచరించి సుస్థిర సమాజం కోసం లంబాడీలను ఏకతాటిపై నడిపించిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అని కొనియాడారు. కేవలం లంబాడీలకే కాక ఆయన ప్రజలందరికీ ఆరాధనీయుడే అని అన్నారు. ఈ నెల 23న హాలియా బంజారా భవన్లో నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంగోతు భగవాన్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగోతు రవి నాయక్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రవి నాయక్, ఉద్యోగ సంఘం నాయకులు వెంకట్రాం నాయక్, డాక్యు నాయక్, లౌక్య నాయక్, వివిధ గిరిజన సంఘం నాయకులు సర్దార్ నాయక్ , నాగేందర్ నాయక్, నరేష్ నాయక్, లాలూ నాయక్, దత్తు నాయక్, అశోక్ నాయక్, లాలూ నాయక్, జాటోత్ రాములు నాయక్, శ్రీను నాయక్, సైదా నాయక్, మోతిలాల్ నాయక్, బ్యూరో నాయక్, బక్షా బాబూజీ నాయక్, మత్రియ నాయక్, మన్యా నాయక్, ప్రదీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి17 ,ప్రభాతవార్త:

మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, పి ఎస్ సి ఎస్ సి మాజీ అధ్యక్షులు కందాడి భూపాల్ రెడ్డి,బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సీత వెంకటేష్,కర్నాటి రవి, చిలువేరు బాల నరసింహ, కందడి రఘుమారెడ్డి,నోముల ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందికొండలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 17

బిఆరెస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను బిఆరెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ రమేష్ జి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపాలిటీ లోని హిల్ కాలనీ మెయిన్ బజార్ లో బిఆరెస్ పార్టీ ముఖ్యనాయకులతో కలిసి కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు సుందర్ రెడ్డి,నకిరేకంటి సైదులు, సయ్యద్ గౌస్,చంద్రమోళి, బత్తుల శేఖర్ బాబు, జనార్దన్ రెడ్డి, అర్జున్ నాయక్, శివ, మంద శాంతకుమారి, నజీర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పోషకా లోపంతో జన్మించిన పిల్లల పై అవగాహన

బీబీనగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

పోషకా లోపంతో జన్మించిన పిల్లల పట్ల వైద్య అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రామకృష్ణ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పిహెచ్ సి లో ఏర్పాటు చేసిన చిన్న పిల్లల మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్యులు పోషక ఆహారం లోపంతో జన్మించిన పిల్లలు చాలా మంది మృతి చెందారు. వైద్య అధికారులు ఆదిలోనే గుర్తించి నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు డాక్టర్ యశోద, డాక్టర్ వీణా, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ కి చేరుకున్న శ్రీ లక్షీ నృసింహ స్వామి అఖండ జ్యోతి

బీబీనగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

శ్రీ లక్షీ మ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని స్వామి వారి 32 వ అఖండ జ్యోతి యాత్ర మహాశివరాత్రి రోజున బర్కత్పూర్ లో ప్రారంభంమై మంగళవారం బీబీనగర్ కు చేరుకోవడంతో నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారికి ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళహారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, అఖండ జ్యోతి కమిటీ సభ్యులు కాసుల సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గోలి నరేందర్ రెడ్డి, కాసులు రఘునందన్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి లక్షీ నరసింహ స్వామికి పోచంపల్లి పట్టు చీ వస్త్రాలు

భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి17 ,ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్షి మ నరసింహ స్వామికి హరికి అత్తింటి వారము సిరికి పుట్టింటి వారమైన పద్మశాలి అందరి ప్రక్షాళ పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాల నుండి పోచంపల్లి పట్టు వస్త్రాలను తయారు చేసి యాదగిరిగుట్ట శ్రీ లక్షీ మనరసింహస్వామి వారికి సమర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సీత శ్రీరాములు, భోగ నరసింహ, అంకం మురళి, భారత బాలరత్నం, కడవేరు చంద్రమోళి,సంగెం చంద్రయ్య, గంజి అంజయ్య, గుండు పాండు, కర్నాటి అంజమ్మ, తడక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ భూమి ధృవపత్రాలతో యూరియా పొందవచ్చు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17. ప్రభాత వార్త:.

సాగు చేస్తున్న అసైన్డ్, పోడు భూములకు సైతం 13బి, వన్ బి జిరాక్స్ కాపీలను ఉపయోగించుకొని ఆన్లైన్ ద్వారా యూరియా బుకింగ్ చేసి అవసరమైన యూరియాను పొందవచ్చని జిల్లా వ్యవసాయశాఖ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు. మంగళవారం దామరచర్ల మండలంలో ఇన్చార్జి ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్ తో కలిసి స్థానిక ఎరువుల షాపులను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక రైతు వేదిక వద్ద రైతులకు ఆయన పలు సూచనలు చేస్తూ రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఉందని, యూరియా సరఫరా పై రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని యూరియా కొరకు అంతర్జాలంలో బుక్ చేసుకుంటే యూరియా లభించే ప్రదేశంలో వాటిని పొందవచ్చన్నారు. యూరియా పారదర్శక వినియోగం

కొరకే యూరియా యాప్ ప్రవేశపెట్టారని పంటలను సాగు చేసే రైతులు గ్రామ పాలన అధికారి వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఆన్లైన్లో యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా పొందవచ్చన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి రుషేం ద్రమణి, ఏఈఓ లు పార్వతి, అజ్మీరా సైదులునాయక్, ఫాక్స్ సీఈవో వెంకటరెడ్డి , రైతులు తదితరులున్నారు.

కొత్త ఆరోగ్య పథకం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురాదలచిన ఉద్యోగ ఆరోగ్య పథకం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దశరథ నాయక్,తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కొర్ర కృష్ణకాత్ నాయక్ లు కోరారు. మంగళవారం స్థానికంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనం నుండి 1.5శాతం బేసిక్ లో ఈహెచ్ఎస్ పేరుతో కోత విధించి ఆరోగ్య నిధికి జమ చేస్తామని పేర్కొనడం సరైంది కాదన్నారు. ఇప్పటికే ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనం నుండి మినహాయించి వారి జమ చేసిన జిపిఎఫ్, టీఎస్జిఎల్ఐ లో జమ చేసిన నిధులను ప్రభుత్వాలు వినియోగించుకొని సకాలంలో విడుదలచేయకపోవడంతో ఇబ్బందులుపడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ హెచ్ ఎస్ కింద వైద్యం చేసేందుకు కార్పొరేట్ ఆస్పత్రులు అనుమతించడం లేదని, ప్రభుత్వ నిధులు విడుదల పట్ల జాప్యం జరుగుతుందని, కార్పొరేట్ ఆస్పత్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయని

తెలిపారు. అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇప్పటికే ప్రైవేటు ఆరోగ్య ఇన్సూరెన్స్ ఉన్నాయని,ఉద్యోగుల బేసిక్ నుండి మినహాయించాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకొని ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం చేయాలనుకుంటే కొంత నగదును ప్రతినెల వేతనంతో కలిపి ఇవ్వాలని కోరారు. ఉద్యోగులకు నష్టం కలిగించే ఆరోగ్య పథకం నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఉద్యోగుల అభిప్రాయాన్ని గౌరవించాలని కోరారు. ఉద్యోగులందరూ ఆరోగ్య పథకాన్ని వ్యతిరేకిస్తున్నందునఅందరికీ ఆమోదయోగ్యమైన విధానాన్ని అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి ధీరావత్ ధర్మానాయక్,ఉద్యోగ సంఘాల నాయకులు భాషనాయక్,మక్ల నాయక్, వెంకట్రాం నాయక్,సేవ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధార్థ జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ జన్మదిన వేడుకలు మంగళవారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పుట్టినరోజు కేక్ కోసి తన కొడుక్కి తినిపించారు. అనంతరం యువజన నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ఎర్రమళ్ళ దినేష్, గంగుల బిక్షం యాదవ్, బీ

ఆర్ ఎస్ నాయకులు బిక్షం గౌడ్, గుడిసె దుర్గా ప్రసాద్, కోటేశ్వరరావు రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్, ఎండి షోయబ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతిని వైభవంగా జరుపుకోవాలి

సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 23న జరగనున్న సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను బంజారా సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అత్యంత వైభవంగా జరుపుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, డిఎస్పి రాజశేఖర్ రాజులు కోరారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంఘనాయకులు, ప్రజాప్రతినిధులు,విద్యార్థి,యువజన సంఘాల నాయకులు, ఉద్యోగ,ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బంజారాలో అత్యంత భక్తి భావంతో జరుపుకునే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి బంజారా నేతలదేనని సూచించారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారుల ద్వారా చేయించడం జరుగుతుందన్నారు. ఉత్సవాలు

జరిగే రోజు డప్పు వాయిద్యాలు, గిరిజన వేషాధారణ, ర్యాలీకి ఎటువంటి ఆటంకం లేకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. సమావేశంలో తాసిల్దార్లు శ్రీనివాస్,జవహార్ లాల్,రాగ్యా నాయక్, ఎంపిడిఓలు కరుణాకర్, గిరిజన సంఘాల నాయకులు నాగు నాయక్,రవి నాయక్,ఎర్ర నాయక్ మానియా నాయక్ సర్పంచ్లు సిద్దు నాయక్,శ్రీహరి నాయక్,దాస్య నాయక్,కౌన్సిలర్లు అశోక్ నాయక్, సుధాకర్ నాయక్, ఉద్యోగ సంఘాల నాయకులు మాలోతు దశరథ నాయక్, కుర్ర కృష్ణ , భాష్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యసాధకుడు కేసీఆర్

మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

కార్య సాధకుడు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మంగళవారం కేసీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని మిర్యాలగూడ బీ ఆర్ ఎస్ కార్యాలయంలో కేక్ కోసి నాయకులు కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ త్యాగం కృషి చరిత్రాత్మకమని అన్నారు. సీఎం గా కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, నాయకులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మట్టపల్లి సైదులు యాదవ్,బిక్షం గౌడ్, మాజిత్, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ
వార్త

రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు అవంతిపురం బి.సి. గురుకుల పాఠశాల విద్యార్థుల ఎంపిక

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న సీఎం కప్ టోర్నమెంట్ జిల్లా స్థాయి బేస్ బాల్ పోటిలో అవంతీపురం మహాత్మ జ్యోతిభా పూలే బి.సి. గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. జిల్లా పోటీల్లో అద్భుత ప్రతిభ చాటిన సాయిశివ, పవన్ కళ్యాణ్, వరుణ్ తేజ్, సాయిచరణ్ లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పి.నవీన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో సైతం రాణించాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులను క్రీడల్లో రాణించేలా తీర్చి దిద్దిన పి.డి., పి.ఇ.టి. లను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం తోపాటు ఉపాధ్యాయులు నాగేంద్రమ్మలు అభినందనలు తెలిపారు.

బలోపేతానికి ఐక్యతతో కృషి చేద్దాం ఐఎన్టీయూసీ 327 యూనియన్లో చేరికలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది సమస్యల పరిష్కారంలో ఐఎన్టీయూసీ 327యూనియన్ చేస్తున్న కృషికి ఆకర్షితులైన టీ ఆర్ వీ కే ఎస్ యూనియన్ కి రాజీనామా చేసిన పలువురు విద్యుత్ ఉద్యోగులు మంగళవారం ఐఎన్ టీ యూ సీ 327 లో చేరారు. యూనియన్ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్ రావు సమక్షంలో పి సైదులు, సీ హెచ్ సైదులు, అశోక్ రెడ్డి లు చేరగా ఉద్యోగ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఐక్యతతో పని చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో జీ. ముత్తయ్య, అమర్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవగా ఆంజనేయులు, పాషా, సత్తార్, రమణారెడ్డి, జనార్దన్, రవి, బాలరాజు, కుమార్, ముత్యాలు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో కెఎల్ఎన్ విద్యార్థుల ప్రతి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

జేఈఈ మెయిన్ 2026 జనవరి ఫలితాల్లో నల్గొండ జిల్లా మిర్యాలగూడ చెందిన కే.ఎల ్.ఎన్. జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి ర్యాంకులతో సత్తా చాటారు. కళాశాల విద్యార్థులు వివిధ కేటగిరీల్లో సబ్జెక్టుల్లోపి.శ్రీవల్లి 95. 86(260 310187744) సిహెచ్ మోని 95.4 8(26031 0190868) అస్మ 91.48(26031027667 ఏ. ఐచిక 90.5. కే. శివచరణ ్90.58 (260311180838) పర్సంటైల్ లతోనీట్ లో సీట్లు సాధించనున్నారని కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్లు టి నరేందర్ రెడ్డి, పి ఎల్ రెడ్డి, టి హనుమంత రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అభినందించి సీట్లు తినిపించారు.

మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి పెరిగిన ఆదరణ

బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగిరెడ్డి

నేరేడుచర్ల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీకి ఆదరణ పెరిగిందని బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి అన్నారు, మంగళవారం బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పార్టీ గతంలో కంటే చాలా ప్రతిభ కనిపించిందని బిజెపి కార్యకర్తలు నాయకులు సమన్వయంతో మున్సిపల్ ఎన్నికల్లో పనిచేశారని కొనియాడారు. బిజెపి పార్టీ అభ్యర్థులు 11,12 వార్డులలో ఖచ్చితంగా గెలుస్తారని భావించామని అధికార,ప్రధాన ప్రతిపక్ష పార్టీలు డబ్బు,మద్యం విచ్చలవిడిగా ఖర్చు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని విమర్శించారు. రాబోయే మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలలో విజయానికి ఇప్పటినుండే కృషిచేయాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు, మున్సిపల్ ఎన్నికలలో సలహాలు సూచనలు చేస్తూ బిజెపి శ్రేణులను ముందుకు నడిపించిన జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఇంచార్జి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి,ఎన్నికల ఇంచార్జి లు చిలకరాజు కర్ణాకర్, కుక్కడాపు వెంకటేశ్వర్లు,నర్రి నాయక్,రాజు నాయక్ ల తో పాటు బిజెపి పార్టీ నుండి పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థులను సన్మానించారు. ఈసమావేశం లో పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు బాలా వెంకటేశ్వర్లు,ఉరిమల్ల రామూర్తి,జూలూరి అశోక్, గంధం.శావయ్య, కొప్పు లక్ష్మినారాయణ,దేవిరెడ్డి నాగిరెడ్డి ,ఆకుల జగతయ్య, నందిపాటి హిందూజా,బుస్సా విమల, కాలం శైలజ, కృష్ణవేణి, కాల్వ.ఇంద్రజ, కాల్వ.సైదులు,మెట్టు మధు, బాట సారధి,వెంకటేష్ నాయక్, నాగసైదులు, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల పెద్ద రథోత్సవం

మేళ్ళచెర్వు ,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి కళ్యాణమహోత్సవ, బ్రహ్మోత్సవ తిరునాళ్ళజాతర కార్యక్రమాలలో భాగంగా మంగళవారం శివపార్వతుల పెద్ద రథోత్సవం, గ్రామోత్సవం, ఊరేగింపు కార్యక్రమాలు మేళతాళములతో, భజనకోలాటములతో అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి ఆరాధన, రథాంగపూజలు, నిరంతర మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిల్వార్చనలు, అమ్మవారికి కుంకుమార్చనలు, శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. ఎద్దుల పందెములు, కబడ్డీ పోటీలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగిళ్ళ శంభిరెడ్డి, యస్ ఐ పరమేశ్, ప్రముఖ సినీదర్శకుడు బోయపాటి శ్రీను, ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పోరేషన్ చైర్మన్ నాదేండ్ల బ్రహ్మంచౌదరి, సంగీత దర్శకుడు రఘు కుంచె, సినీగేయరచయిత త్రిపురనేని కళ్యాణ చక్రవర్తి, రాష్ట్రస్థాయి పారిశ్రామికవేత్తలు పోశం నర్సిరెడ్డి, వీరారెడ్డి. కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణువర్ధనశర్మ , శివధనుంజయశర్మ, భానుకిరణ్ శర్మ, సాయిమహేశ్ శర్మ, ధర్మకర్తలు వరగాని నాగరాజు, బీసం రామసైదులు, కందుల రాజారావు, ముడెం శ్రీనివాపరెడ్డి, బారెడ్డి వెంకటరెడ్డి, ముడెం అంజిరెడ్డి, బుస్సా రామారావు, వేముల వెంకట నారాయణ, సంగెపు రామక్రిష్ణ, బేతా రవీందర్ రెడ్డి, చిన్నపుగు దేవమణి, మక్కా యలమంద, బాణోతు లక్ష్మా, కూన్ రెడ్డి డ్డి కొండారెడ్డి, లంకెల వరసింహారెడ్డితో పాటు జాతర కమిటీల సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, వివిధ సేవాసంఘాల సభ్యులు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రజా బాటలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం

ట్రాన్స్ కో ఏ ఈ సృజన

నేరేడుచర్ల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నప్రజా బాట కార్యక్రమం లో గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని నేరేడుచర్ల ట్రాన్స్ కో ఏ ఈ సృజన అన్నారు. మంగళవారం మండలంలోని లాల్ లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో మాట్లాడుతూ. గ్రామాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దిమ్మె ఎత్తు తక్కువలో ఉండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని మూగజీవాల విద్యుత్ షాక్కు గురై చనిపోతున్నాయని తక్షణమే ఎత్తు పెంచాలని ఆ గ్రామ సర్పంచ్ పర్వతం చిన్న వెంకన్న కోరారు. దీంతో ట్రాన్స్ కో ఏ ఈ సృజన తక్షణమే ఎత్తు పెంచేందుకు ఏర్పాటు చేయాలని లైన్ మెన్ నరసింహారెడ్డిని ఆదేశించారు.ఈకార్యక్రమంలో లైన్‌మెన్‌లు, గ్రామ పంచాయతీ సిబ్బంది గౌస్, ఆదినారాయణ, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త : హుజూర్ నగర్ మున్సిపాలిటిలోని అన్ని వార్డు లలో మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో మౌళిక వసతులు, అభి వృద్ధి కార్యక్రమాలతో మున్సిపాలిటి అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మున్సి పల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకా రం చేసిన తర్వాత మొదటిసారి తనను గెలిపించిన 20 వార్డు లో మంగళవారం మున్సిపల్ ఇంజనీర్ వినోద్ కుమార్,వాటర్ సప్లయ్ సిబ్బందితో కలిసి వార్డు లోని పలు వీధులలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రధానంగా ఉన్న త్రాగు నీటి సమస్య, డ్రైనీజి,వీధిలైట్ల సమ స్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు..అదేవిధంగా మున్సి పాలిటిలోని అన్ని వార్డులలోని సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి ప్రణాళి లను సిద్ధం చేయాలని మున్సి పల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పండ్ల హుస్సే న్,దొంతగాని జగన్,గండు అర్జు న్, గుడెల్ల అంజి, రాంబాబు, మధుబాబు బత్తిని కృష్ణ, కార్తీక్, గురుమూ ర్తి, మున్సిపల్ సిబ్బం ది లతీఫ్, రషీద్,వేణు తదితరు లు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన యోధుడు కెసిఆర్

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం మొక్కవోని దీక్షతో పోరాడి తెలంగాణ సాధన సాధించిన యోధుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు లు అన్నారు. మంగళవారం ఇందిరా చౌరస్తా వద్ద మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన కేకును కట్ చేసి ఆయన కు స్థానిక నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తొలి తెలంగాణ రాష్ట్రంలో సీఎంగా పని చేసి బంగారు తెలంగాణ సాధనకై కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తి గా కోరుకుంటున్నామన్నా రు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం లో అధికారంలోకి వచ్చే పార్టీ బి ఆర్ ఎస్ అని తెలిపారు.

భౌమవాసరి అమావాస్య అన్నదానానికి అపూర్వ స్పందన

నేరేడుచర్ల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

నేరేడుచర్ల లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం భౌమ వాసరి అమావాస్య సంద ర్భంగా నిర్వహించిన అన్నదానానికి అపూర్వ స్పందన లభించింది,దాతల సహ కారంతో సుమారు 600 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి సేవ కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాసరావు, ఊట్కూరు నటరాజు, కొత్త లక్ష్మణ్, కందిబండ శ్రీనివాసరావు, నీలా రామ్మూర్తి, భువనగిరి అంజయ్య,చారుగుండ్ల వెంకటేశ్వర్లు, చెరుకు రాము, గుండా సత్యనారాయణ, పోతుగంటి సత్యనారాయణ, గజ్జల కోటేశ్వరావు,మాశెట్టి మోహన్,రాచకొండ విజయ్ రాచకొండ రవి,జూలూరు అశోక్, తాళ్లూరు శ్రీనివాస్, తడకమళ్ళ పరమేశం,జగిని సురేశ్, వజ్రపు శ్రీనివాస్ చందా కిషన్,పారేపల్లి అశోక్ ,వెంపటి జానకి రామయ్య,అనిల్ గుప్తా గరిణె వెంకన్న,కందిబండ సైదయ్య ,కందిబండ బ్రహ్మం , గుంటూరు శ్రీనివాసు,గోళ్ళ సైదయ్య, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వివాహములకు 19వ తేదీ నుంచి మంచి శుభముహూర్తములు

మేళ్ళచెర్వు ,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరీసమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు వేధపండితులు కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుంచి మే 29వ తేదీ వరకు వివాహములకు మంచి శుభముహూర్తములు ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి నెలలో 19,20,21,24,25,26 మార్చి నెలలో 1,3,4,7,8,9,11,12ఏప్రియల్‌నెలలో 15,20,21,25,26,27,28,29, మే 1,3,5,6,7,8,13,14,21,22,23,24,25,26,27,29 తేదీలలో వివాహములు జరుపుటకు శుభ ముహూర్తములు ఉన్నాయని వివరించారు.

అన్ని వర్గాల్లో అధికార పార్టీ కాంగ్రెస్‌పై విసుగు

కారు, సారు కావాలంటూ ఎన్నికలకై ఓటర్ల ఎదురు చూపులు.... రైతుల ప్రభుత్వం అంటూ 6 గ్యారంటీలు కూడా ఎండమావి... మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ స్పష్టం... రాజపేటలో కేక్ కట్ చేసి ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...

రాజాపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై అన్ని వర్గాల ప్రజల్లో ఇప్పటి వరకే పూర్తి వ్యతిరేకత నెలకొందని కారు, సారు కావాలంటూ ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా రాజపేట మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ముందు భారీ కేక్ ను ఆయన కట్ చేసి సంబరాల్లో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. 6 గ్యారంటీలు అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలు గాలికి వదిలేసి ప్రజల పక్షాన మాట్లాడుతున్న టిఆర్ఎస్ పార్టీని తెలంగాణ జాతిపితగా పిలువబడుతున్న కేసీఆర్ ను అవమాన పరుస్తూ కాలం గడుపుతున్నాడని ప్రజల బాధలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రైతుల ప్రభుత్వమని చెప్పుకుంటూ సేద్యం నుంచి మొదలు ఆరుగాలం శ్రమించి పండించిన పంట అమ్మే వరకు అడుగడుగునా అన్నదాతలు అవస్థలు పడుతూ కష్టాలు నష్టాలు చూస్తున్నారని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని బూడిద బిక్షమయ్య గౌడ్ ధీమాగా చెప్పారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రాజపేట పట్టణ అధ్యక్షులు వీరేశం, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, సర్పంచ్ జన్నపల్లి బాలరాజు రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మీడియా కన్వీనర్ గంధమల్ల సురేష్, బబ్బూరి రవీంద్రనాథ్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి, మొలుగు సోమలింగం, పిఎసిఎస్ వైస్ ఎంపీపీ కాకల్ల ఉపేందర్, మాజీ ఎంపీటీసీ బోగ హరినాథ్, గుంటి మధుసూదన్ రెడ్డి, కూతురు లింగం, ఆర్టీసీ నర్సి రెడ్డి, కుర్రారం సర్పంచి బొడ్డు భాస్కర్, మేక వెంకటేశ్వర రెడ్డి, మంత్రాల సుమన్,, కటికం వెంకటేశం, బిల్లకుదురు రాజు, సంధుల వెంకన్న, అంకతి సుదర్శన్, కోయ బాలరాజు, సగ్గ ఆంజ నేయులు, గొల్ల రాజయ్య, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, మర్ల నాగరాజు తదితరులు ఉన్నారు. పండుగ వాతావరణంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుగగా రాజపేటలో టిఆర్ఎస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనగా జరుపుకున్నారు. రాజపేట మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఎన్నికల అప్పుడే రైతు బంధు : మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య ఎన్నికలప్పుడే కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి రైతుబంధు గుర్తుకు వస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ ఆరో పించారు. కెసిఆర్ జన్మదిన సందర్భంగా రాజపేట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ ను తిట్టడమే రేవంత్ రెడ్డి పనిగా ఉన్నదని పాలనపై దృష్టి పెట్టడం లేదన్నారు. తరాలకు గుర్తుండిపోయేలా కేసీఆర్ పాలనలో అనేక ప్రధాన ప్రభుత్వ పథకాలు బలంగా పరిగణింపబడ్డాయి అని అన్నారు .2014 నుండి 2023 వరకు కేసీఆర్ ముఖ్యమంత్రి గా సంక్షేమ కార్యక్రమాల గోల్డెన్ యుగం లా మారిందని ప్రతి రైతుకు ప్రతి ఇంటిలో డబ్బుల కల ఉండేదని ఇప్పుడు అప్పుల ఊబిలోకి పోయి మైక్రో ఫైనాన్స్ వలలో ప్రజలు పడ్డారన్నారు. రైతుబంధు, భగీరథ, ఆసరా పెన్షన్, కేసీఆర్ కిట్ వంటి పథకాలు రైతులు, మహిళలు, వృద్ధులు, ఆసు పత్రి సేవలకు అర్హులైనవారికి ప్రత్యక్ష ప్రయోజనం అందించినట్లు లక్షల మంది జీవితాల్లో చాలా స్థాయిలో మార్పు తెచ్చినట్లు చెప్పారు. కార్య క్రమంలో పార్టీ నేతలు సర్పంచులు తదితరులున్నారు.

ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

ఆలేరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :

ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్ర అమూల్యమని, ఆయన కారణజన్ముడని కొనియాడారు. రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు ఆయనకు ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వార్డు కౌన్సిలర్ లు పాకాల మోనిక హరీష్,బీదని కళ్యాణి, యాట శివ, సెక్రటరీ జెనరల్ కుండే సంపత్ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్,మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, జెల్లీ నర్సింహులు, దొంతుల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

తుర్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పరమేష్ యాదవ్, భూక్య రవి నాయక్, సర్పంచులు సీతరాజు, మోతీరాం నాయక్, సుధాకర్ నాయక్ పుట్ట సాయిలు ,గిద్దె కరుణాకర్, హరినాయక్, రాజేష్ నాయక్, బాలకృష్ణ ,బిక్షపతి, యాదగిరి భాస్కర్ పాల్గొన్నారు

ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

మోటకొండూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు అందులో భాగంగా ఆబిద్ నగర్ లో మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను సర్పంచ్ నాయిని అమరావతి రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కెక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఆలేరు సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు , ఉపా సర్పంచ్ సాయిరెడ్డి కృష్ణారెడ్డి,వార్డ్ సభ్యులు సంగు రవీందర్ రెడ్డి,సామ అజెంత రవీందర్ రెడ్డి , సంగు మంజుల శ్రీని వాస్ రెడ్డి , ఎగామటి నర్సిరెడ్డి, నాయిని జానమ్మ,లోట్ల ఎల్లారెడ్డి , ఎగామటి వేణు రెడ్డి , కరుణాకర్ రెడ్డి,నర్సి రెడ్,మోహన్ రెడ్డి, మహేం దర్ రెడ్డి,వెంకట్ రెడ్డి . సంగు రాంచంద్రా రెడ్డి, వెంకట్ రెడ్డి,హరి చంద్రా రెడ్డి, కాసుల నర్సి రెడ్డి, సంగు పద్మా రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

తుర్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బానోతు బులి వీరన్న ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత,మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ,గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండటమే తన ధ్యేయమని, మెడిసిటీ హాస్పటల్ యజమాన్యానికి, డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉపసర్పంచ్ ప్రేమలత సాయి మల్లేష్ యాదవ్, కారోబార్ శ్రీశైలం యాదవ్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. సిఐ

ఆలేరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సిఐ యాలాద్రి అన్నారు మంగళవారం ఆలేరు పట్టణంలోని పద్మావతి గార్డెన్ లో వెంకటరమణ జూనియర్ కాలేజ్ ఫేర్వెల్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని, రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిర్లక్ష్యంతో జరిగే రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప, మాజీ ఎంఈఓ పటేల్ సుధాకర్ రెడ్డి, డాక్టర్ తిరునగిరి శ్రీనివాస్, చైర్మన్ కటకం నందం, ఉప్పలి రాజు, పరుషరాములు, మానస, మధుసూదన్, వీరాచారి, కమలాకర్, సునంద, కృష్ణ కుమార్, ఉపాచారి, రమేష్, ఇందిర, లావణ్య, సుభాష్, సుభాష్, నమేర జాస్మిన్, పటేల్ వంశి రెడ్డి, సింధు, నర్మదా, భార్గవి, మాధవి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తుర్కపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పల్లెపాటి బిక్షపతి అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబానికి గ్రామ సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్, ఉప సర్పంచ్ ఆరుట్ల ఉదయ్ రెడ్డి లు 5000 రూపాయల ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొడపాక మహేష్, గుంటి నాగరాజు, పల్లెపాటి అనిల్ ,కర్రె ఉపేందర్, నారా బిక్షపతి, కందుకూరి బిక్షపతి, వేముల దశరథ, చంద్రహాస్ పాల్గొన్నారు

జిల్లాలో మోడల్ అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలి

పోషకాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

సూర్యాపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

జిల్లాలో మోడల్ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మహిళా, శిశు, దివ్యాంగుల వయో వృద్ధుల శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోడల్ అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అంగన్వాడి కేంద్రాల లో పిల్లల ఎత్తు బరువు పరిశీలించి పోషక లోపం ఉన్న పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలో పిల్లల కి ప్రత్యేక నూతన ప్రి స్కూల్ సిలబస్ ప్రకారం బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాలు ఓపెన్ చేసి పోషన్ ట్రాకర్ ద్వారా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వయో వృద్ధుల మెయింటెనెన్స్ కేసులు, సమస్యలు పరిష్కరించాలనీ మహిళాల పట్ల ఎలాంటి ఆకృత్యాలు జరగకుండా చట్టాల పై అవగాహన కల్పించాలని అయన అన్నారు ఈ సమీక్ష సమావేశం లో జిల్లా శిశు సంరక్షణ ,ఉమెన్

వెల్ఫేర్, వయో వృద్ధుల గురించి చేయవలసిన వివిధ విషయాల పై సమీక్షి ంచారు . అంగన్వాడి కేంద్రాల లో టాయిలెట్, డ్రింకింగ్ వాటర్ , రిపేర్స్ తొందర గా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఈసమావేశంలో,జిల్లాసంక్షేమఅధికారి,కే.నరసింహారావు , సూపరిండెంట్, జి.హుస్సేన్, డిసిపివో రవి కుమార్, ఏఫ్.ఆర్.వో బి.వినోద్ కుమార్, సంకల్ప జిల్లా కోఆర్డినేటర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంలో మెళకువలు పాటించాలి

జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 17 (ప్రభాత వార్త)

:వన నర్సరీలో మొక్కల పెంపకంలో ప్రతి మెళకువను తప్పనిసరిగా పాటించాలని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న సూచించారు. మంగళవారం రామన్నగూడెం వన నర్సరీని సందర్శించిన ఆయన మొక్కల సంరక్షణ, నీటి వినియోగం, ఎరువుల వినియోగంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవిందర్, పంచాయతీ కార్యదర్శి

సుధాకర్, వార్డు సభ్యులు తవిటి సైదులు, వన సేవకురాలు సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ పనులను అడ్డుకున్న వ్యాపారస్థులు

తిరుమలగిరి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీలోని తెలంగాణ చౌరస్తాలో జరుగుతున్న రోడ్డు పనులల్లో భాగంగా జెసిపి తో ఫ్లై ఓవర్ పనులు ప్రారంభిస్తుండగా స్థానిక వ్యాపారులు,ఇండ్ల యజమానులు, బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పనులను అడ్డగించారు. సంఘటన స్థలానికి నేషనల్ రోడ్ అథారిటీ అధికారులు ఆర్.ఓ. కృష్ణ ప్రసాద్, ఎస్. ఈ .ఈ. మోహన్, ఈ ఈ రవీందర్ లురాగానే వారితో వాగ్వివాదానికి దిగారు. ఫ్లై ఓవర్ పనులు ఎట్టి పరిస్థితిలో చేపట్టవద్దని దాని వలన ఈ ప్రాంత చిరు వ్యాపారుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని అధికారులకు తెలిపారు. సర్కిల్ మ్యాప్ చేసి చూపిస్తామని అధికారులు చెప్పారు. అప్పటివరకు పనులు

జరగవద్దని స్థానికులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ ఎస్. రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, సామా ఆంజనేయులు, కందుకూరి ప్రవీణ్,రమేష్,పనికెర యాదగిరి, బర్ల వెంకన్న కందుకూరి బాబు జక్కుల రమేష్ రచ్చ రమేష్ వ్యాపారులు పాల్గొన్నారు.

అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పది

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త::

అమావాస్య తిథి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 6 ఆర్సీ యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు. అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు. ఎన్నో వేల జన్మలకు గాని మానవ జన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు. అమావాస్య తిథి రోజున పితృ దేవతలకు పూజలు చేసి, వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు. ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన

కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈసి సింగరికొండ రవీందర్, ఐపిసి రాచకొండ శ్రీనివాస్, గుడుగుంట్ల విద్యాసాగర్, ప్రెసిడెంట్ కొత్త వెంకటేశ్వర్లు, ఆకెనపల్లి సంతోషి, సాంబమూర్తి, ఉపేందర్, సంతోష్, వెంకటేష్, శ్రీరంగం రాము, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ధీరుడు కేసీఆర్ జయంతి వేడుకలు

జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):

తెలంగాణ సాధకుడు, ఉద్యమ నాయకుడు, భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జయంతి వేడుకలను అర్వపల్లి చౌరస్తాలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేశ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, రామన్నగూడెం సర్పంచ్ కర్నాటి వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టెల మల్లేష్, నాయకులు బొడ్డు రామలింగయ్య, పులిచర్ల ప్రభు, కడారి నరేష్, జి. విజయ్ కుమార్, మామిడాల రాజలింగం, దావుల లింగయ్య, కనుకు నాగరాజు, భైరబోయిన పెద్దయ్య, వెంకన్న సాయి, సైదులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

నూతనకల్..ఫిబ్రవరి 17 ప్రభాతవార్త..

. తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పండ్లను పంపిణీ చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని తృణపాయంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించాడని తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిబత్తుల సాయిలు గౌడ్ సర్పంచులు మహేశ్వర మల్లికార్జున్ గాడుదుల లింగరాజు యాదవ్ జటంగి సరిత కృష్ణ నాయకులు చూడి లింగారెడ్డి కొచ్చర్ల బాబు బిక్కి బుచ్చయ్యగౌడ్ రేసు వెంకటేశ్వర్లు ఉప్పుల వీరుయాదవ్ మొగుళ్ళ వెంకన్న గౌడ్ ఎడ్ల శ్రీను దానబోయిన బాబు గోవర్ధన్ బత్తుల విద్యాసాగర్ విజయ్ కుమార్ ఇమ్మారెడ్డి రవీందర్ రెడ్డి గణేష్ చిరంజీవి తదితరులున్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

తిరుమలగిరి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త.

భారత రాష్ట్ర సమితి అధినేత,తెలంగాణ జాతి పీత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన తిరుమలగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మరియు మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం కేసీఆర్ ఎన్నో తాగాలు చేశారని ఆయన అన్నారు రాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోవిందమ్మ రవీందర్ , మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ ఎంపీపి కొమ్మినేని సతీష్ తిరుమలగిరి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మండల యూత్ నాయకులు,మున్సిపాలిటీ 15 వార్డుల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీ లు గ్రామాల శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేయర్ ను కలిసిన మాజీ ఎంపీపీ

గుర్రంపోడు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

: నల్లగొండ మేయర్ గా ఎన్నికైన బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిని గుర్రంపోడు మండల మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి మంగళవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మేయర్ గా ఎన్నికైనందుకు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. తొలి మహిళా మేయర్ గా ఎన్నిక కావడం హర్షణీయమన్నారు. వారి వెంట శివాజీ శర్మ,నారయ్య తదితరులు ఉన్నారు.

నాటి కెసిఆర్ సంక్షేమ పథకాలే నేడు దేశానికి ఆదర్శం

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 17ప్రభాతవార్త..

రాష్ట్ర ఏర్పాటు తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాట్ నుంచి పదివేల కాలంలో ప్రజాసంక్షేమ లక్ష్యంగా నిరంతరం పాటుపడాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను చౌటుప్పల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ముందు కేక్ కట్ చేసి మిఠాయిని పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎంగా తొలి సంతకం చేసిన నాటి నుంచే ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పాట పాడిన ఘనత కేసిఆర్ దినన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్లు ,ఆసరా పెన్షన్లు, కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ కి దక్కిందన్నారు. నాటి సంక్షేమ పథకాలే నేడు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనించేలా ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్

గౌడ్బా, వెంకటరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, కొయ్యల శేఖర్ గౌడ్, గడ్డం ఇందిరా రాజరత్నం, దయాకరాచారి ,సర్పంచులు కాకి శ్రీలత సుందర్ , సమిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి, కాను బాలరాజు, మల్లేశం, చుక్క యాదయ్య, తాడూరు పరమేశ, గుండెబోయిన వెంకటేశం, అంజయ్య , సూరి మల్లేశం, జకిట్ జయేంద్ర రెడ్డి , కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాసులు, చిన్నం బాలరాజు, రమణ గోని రఘు, ముషీర్, జమీర్, మున్నా, అల్మాస్ పేట కృష్ణ, దోర్నాల నరేష్, పొన్నాల ప్రతాపరెడ్డి, రాకేష్ , జగదీష్ , శివ, శంకర్ రెడ్డి . లింగస్వామి, శ్రీనివాస్ రెడ్డి , కళ్లం శ్రీనివాస్ రెడ్డి , నరేంద్ర సాగర్, శివ,శ భాస్కర్న, రసింహ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

చౌటుప్పల్, ఫిబ్రవరి 17ప్రభాతవార్త..

మున్సిపల్ కేంద్రంలో చౌటుప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య ను పురస్కరించుకొని మంగళవారం అన్నప్రసాద పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచి కంటి భాస్కర్ గుప్తా విచ్చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ ఆర్యవైశ్యులు అందరూ కలిసి ప్రతి అమావాస్య రోజున పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సోమవరపు సత్తయ్య గుప్త, కాంసెట్ చంద్రశేఖర్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, కాంసెట్ భాస్కర్ గుప్తా, దాచేపల్లి శ్రీనివాస్

గుప్తా, మంచి కంటి రమేష్ గుప్తా, నీలా రమేష్ గుప్తా, సత్యనారాయణ గుప్తా, ఊర కృష్ణమూర్తి గుప్తా, సింగరికొండ శ్రీను, సాయి, గట్టు వినోద్, కనకయ్య , తాటిచెట్టి వెంకటేశ్వర్లు, శోభన్ బాబు, సతీష్ కుమార్ , గుండ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రేవంత్ ప్రజా పాలన - ఎంపీ చామల చాణక్యం

జనగామ మున్సిపల్ కాంగ్రెస్ కైవసం

: మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డా. రేఖ

జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 17 (ప్రభాత వార్త):

జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి మరియు కాంగ్రెస్ నాయకత్వంపై ఉన్న అచంచల నమ్మకానికి నిదర్శనమని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి అన్నారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, క్లిష్ట రాజకీయ పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవడం ప్రజాస్వామ్య విలువల విజయం అని పేర్కొన్నారు. అధికారుల సమక్షంలో జరిగిన డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి కడకంచి బాలమణి పేరు రావడం, ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ వైపే ఉన్నాయని స్పష్టం చేసిందని తెలిపారు.ఈ విజయానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా కేంద్రిత పాలనతో పాటు, జనగామ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అసాధారణ నాయకత్వం మరియు అహర్నిశలు చేసిన కృషి అని డా. రేఖ బోయలపల్లి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పర్యవేక్షిస్తూ, కౌన్సిలర్లలో ఐక్యతను నెలకొల్పి, కాంగ్రెస్

విజయాన్ని ఖాయం చేయడంలో ఎంపీ చామల కిరణ్ కీలక పాత్ర పోషించారని ఆమె అన్నారు.రాజకీయ ఒత్తిడులు, అడ్డంకులు ఉన్నా తన రాజకీయ దూరదృష్టి, వ్యూహాత్మక చాణక్యం, సంకల్పబలం ద్వారా కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించిన ఎంపీ చామల కిరణ్, నిజమైన ప్రజా నాయకుడని ఈ విజయం రేవంత్ ప్రజా పాలనకు నిదర్శనం అని రేఖ అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన కడకంచి బాలమణి, విజయం సాధించిన కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్‌కు అండగా నిలిచిన ప్రజలకు డా. రేఖ బోయలపల్లి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

హాలియా (తిరుమలగిరి సాగర్) ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

: మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలుజరిపారు కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు కేక్ కట్ చేసి అనంతరం ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమేనా అనే అనుమానాల మధ్య.. ఒక్కడంటే ఒక్కడే తెలంగాణ వస్తది, అది బంగారు తెలంగాణగా మారుతదని నమ్మిండు.ఉక్కు సంకల్పం కలిగిన ఆ ఒక్కడే.. కేసీఆర్ అని ఉద్యమాల తెలంగాణను పదేళ్లలోనే ఉజ్వల తెలంగాణగా మార్చి, దేశానికే తలమానికంగా నిలిపిన ధీరుడు కేసీఆర్!అని తెలంగాణ ప్రజలు మరవని పేరు చెరగని గుర్తు కెసిఆర్ అని ముమ్మాటికి తెలంగాణ జాతిపిత కెసిఆర్ గారని ఆయన నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో యల్లాపురం సర్పంచ్ రావులపాటి రాజు మండల సీనియర్ నాయకులు నాగేండ్ల వెంకటరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్ మండల రైతు విభాగవ అధ్యక్షులు పగడాల పెద్దిరాజు మండల యువజన అధ్యక్షుడు జటావత్ రమేష్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకపోతుల కార్తీక్ మండల ఎస్టీసెల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ సిత్యా నాయక్ మునగాల జానకి రాములు నల్లబోతు శంకర్ మండల విద్యార్థి విభాగం నాయకులు దుబ్బ కోటేష్ వీరబోయిన మల్లికార్జున్ లింగాల మొగులయ్య మాజీ సర్పంచు లు ఇస్లావత్ చందు నాయక్ కంసాని పురుషోత్తం వడీత్య పాండు నాయక్ ఎర్ర చెరువు తండా ఉపసర్పంచ్ రమావత్ రవి నాయక్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జటావత్ చందర్ కోమల బుచ్చిబాబు రాచమల్ల ఆంజనేయులు నేలపట్ల సైదులు పాతనబోయిన వనమాలు ఇరిగి రవి ముక్కమాల బొబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

చౌటుప్పల్ వార్త

ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

మోతె..ఫిబ్రవరి 17 ప్రభాతవార్త..

. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మోతె మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు , మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గూగులోతు శంకర్ నాయక్, భానోత్ దేవుల, గాంధీ, కోటేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, రవి,ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

భూ నిర్వాసితుల రాస్తారోకో

మోతె, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త..

.పాలేరు లిఫ్ట్ ఇరిగేషన్ కింద భూములు కోల్పోతున్న అన్నారిగూడెం, విబలాపురం, బుర్కచర్ల, రాంపురం తండా తదితర గ్రామాల రైతులు మంగళవారం మండల కేంద్రంలో సూర్యాపేట-ఖమ్మం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.మోతె, మునగాల, నడిగూడెం మండలాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మంజూరు చేసింది. మండలంలో సుమారు 105 ఎకరాల భూమి కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.23 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించగా, మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మోతె ఫిబ్రవరి 17 ప్రభాతవార్త.

.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు అన్నారు.మంగళవారం మండలంలోని రాఘవాపురం ప్రాథమిక పాఠశాల, నామవరం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్టడీ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. సిరికొండ కు చెందిన కీలుకాని సోమయ్య, సోమమ్మ ల జ్ఞాపకార్థం గత 12 ఏళ్లుగా కీలుకాని లక్ష్మణ్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన మాడూరి దీక్షత ను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన నేరేడుచర్ల విద్యార్థులు

అభినందించిన ప్రధానోపాధ్యాయుడు మధు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల 16న నిర్వహించిన సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీల లో ప్రతిభ ఘన పరిచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు, ఎంపికైన విద్యార్థులను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పీడీ యాదగిరి లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్ కె నియామత్ లాంగ్ జెంప్, బంటు సాత్విక్ లు 500 మీటర్ల రన్నింగ్ లో ప్రథమ బహుమతి సాధించి ఈనెల 20న హైదరాబాదు లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా సత్తా చాటుతూ మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, జానకిరాములు, సైదులు, వెంకటేశ్వర్లు, జానయ్య, వెంకటరెడ్డి, రామ్మూర్తి, శ్రీనివాస్ రెడ్డి, వినోద్, సరస్వతి ఉన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన సంబరాలు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బి ఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం బీఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దొండపాటి అప్పిరెడ్డి, గుగులోతురవిందర్ నాయక్, వాసజ్యోతి, ఇంజమూరి వెంకటమ్మ, మహమ్మద్ షాహిన్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, నాయకులు ఇంజమూరి రాములు, రాపోలు నవీన్, ఇనపాలపిచ్చిరెడ్డి, పాల్వాయి కృష్ణమూర్తి,లక్ష్మీ, శ్రీను, నాగరాజు లకు మల్ల రవీందర్, సులువ యాదగిరి, భరత్ తదితరులు ఉన్నారు.

క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకము

హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 17 ,ప్రభాతవార్త

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరం, పానకం, వడపప్పు ,పండ్లు, నారికేళం, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండలం కరణ సహిత పూజా కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, యరగాని గురవయ్య,పుష్ప,అరుణమ్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

హుజూర్ నగర్ రూరల్,ఫిబ్రవరి17, ప్రభాతవార్త

హుజూర్ నగర్ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను మంగళవారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వరాష్ట్ర కాంక్షను నెరవేర్చడంలో ఆయన చూపిన అకుంఠిత దీక్ష రాష్ట్ర రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ దగ్గవని కొనియాడారు.

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణను దేశంలోనే మేటిగా నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అద్దంకి సైదేశ్వర్ రావు ,ఉప సర్పంచ్ కాచవరపు వెంగల్ రావు, వార్డ్ సభ్యులు పంగ నరసింహారావు, తప్పేట్ల భాస్కర్, ఊరుకొండ కనక, నర్రా నాగేశ్వరావు, మేడవరపు సీతారామయ్య, కాచవరపు వెంకటేశ్వర్ రావు, బుడిగె వెంకటేశ్వర్లు, కాచవరపు చందర్రావు, కిరణ్ సీతారాములు,ధర్మయ్య ,అజనరావు, పాపయ్య, మల్లమ్మ, జయమ్మ,కార్తీక్,శరత్ బాబు, వెంకటేశ్వర్రావు, సాయి,యేసు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సన్మానం

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ని 15 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తేజావత్ సైదులు నాయక్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలు అభిమానులు పూల మాలలు, శాలు వాలతో మంగళవారం వార్డులో ఘనంగా సన్మానం నిర్వహించారు. సామా న్య కార్యకర్త స్థాయి నుండి మున్సిపల్ చైర్మ న్ పదవి వరకు ఆయన ప్రజల అభిమానంతో గొప్ప నేతగా ఎదిగారని ఇది ఎదిగే నేతలకు అందరికీ స్ఫూర్తి దాయకమని తేజావత్ సైదులు నాయక్ స్థానికులు కొనియాడా రు. మున్సిపల్ చైర్మన్ దొంతగా ని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ పదవి కేవలం అధికారం కాదని,పట్టణ ప్రజల సేవకు దక్కిన మరో అవకాశం గా తాను భావిస్తున్నానని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా హుజూర్ నగర్‌ను అభివృద్ధితో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతానని అన్నారు. అలాగే 14వ వార్డుకు చెందిన ఇన్చార్జి కో లపూడి యోహాను ఆధ్వర్యం లో మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ ను ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో కోలపూడి దయాకర్, తేజావత్ రవినాయక్, మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, మన్సూర్ అలీ, అమర్నాథ్ రెడ్డి గంగసాని ఎల్లారెడ్డి, మజీద్ మేస్త్రి, జానీ, ఖాదర్ అనీఫ్ కోలపూడి ఏసురత్నం ఫోను గుపాటి వాసుదేవరావు, జనా ర్దన్ రావు, అలవాల ఉపేందర్, అలవాల నరేష్ ఆకుల మధు ఐల నాగరాజు పెండ్ర బిక్షం, నిర్మల్ కుమార్ పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన వెంట్రుక మహేష్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల అర్థిక సహాయము, 50 కిలోల బియ్యాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ,యూత్ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

వాసవి క్లబ్‌ల సేవా కార్యక్రమాలు అభినందనీయం

హుజూర్నగర్ టౌన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణంలో వాసవి, వాసవి వనిత క్లబ్ ల చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వాసవి క్లబ్, వనిత క్లబ్ లెజెండ్ ల ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణం లో మంగళవారం 500 మందికి అమావాస్య సందర్భంగా నిర్వ హించిన అన్నదాన కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా సేవలో వాసవి క్లబ్ లు చేస్తున్న సామాజిక సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గెల్లి రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు, గుండా ప్రవీణ్, ఉప్పల్ రామ్ నరేష్ వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కరాలపాటి పాపారావు వాసవి క్లబ్ అధ్యక్షులు వీరవెల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, కోశాధికారి కాళంగి నరసింహారావు వాసవి వనిత క్లబ్ లెజెండ్ జోనల్ చైర్మన్ పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు అధ్యక్షులు పెను గొండ రాజ్యలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల కోశాధికారి ఆరేటి లక్ష్మి పూరె వెంకయ్య బూరుగు శ్రీనివాసరా వు పెండ్యాల నాని ఉప్పలంచు సతీష్ గుడిపాటి ప్రవీణ్, స్వామి గోపి అత్తలూరి నరసింహారావు మురళి పురు షోత్తం, మాధవ్ శేఖర్ చంద్రశేఖర్ మట్టపల్లి శ్రీమన్నారాయణ చేపూరి లక్ష్మ ణ్ ఆంజనేయులు చిరంజీవి గణేషు అంజి, చేపూరి అనంత రాములు తిపిరిశెట్టి ప్రవళిక హరీష్ చిలంచర్ల గీత ఆనంద్, సోమిశెట్టి స్రవంతి, మోనిక పావని తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

చింతలపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 17:

తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించడమే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం చింతలపాలెం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకలు అమలు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కుంతందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మోర్తాల.వెంకటరెడ్డి, చింతలపాలెం సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోలినేడి శ్రీనివాస్, మండల నాయకులు షేక్ మైబల్లి,. మండల యూత్ అధ్యక్షులు. గుజ్జుల.నరసింహారెడ్డి, షేక్ అబ్దుల్, ఉపేందర్, ఉప్పలపాటి నరేష్, లక్ష్మరెడ్డి, హనుమంతరావు, గోవిందరెడ్డి, శ్రీను అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజపేటలో ఆర్యవైశ్యుల అన్నదాన కార్యక్రమం

రాజాపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద మంగళవారం ఆర్యవైశ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని అభినందించారు. మొదటగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పెద్దల జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో బెజుగం సంతోష్ కుమార్, బెజుగం నాగభూషణం, ఇమ్మడి శ్రీనివాసులు ఇమ్మడి నర్సింలు, మార్త జగదీశ్వర్, నంగునూరు రాజు, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, పెద్ది సంతోష్, గంగిశెట్టి రాజు, బుడమ సత్యనారాయణ, పుల్లూరు శ్రీనివాసులు, మా శెట్టి శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, నాళ్ల శేఖర్, పులిగిల్ల శ్రీనివాసులు తదితరులున్నారు.

యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు జిల్లా యంత్రాంగం

18 నుంచి 28 వరకు వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు
భక్తుల రద్దీ దృష్ట్యా పటిష్ట భద్రత,
కళ్యాణం, రథోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు
యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ నెల రేపటి నుంచి ఈ నెల 28 వరకు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర ఏర్పాట్లు చేపడుతోంది. బ్రహ్మోత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో భద్రత, రవాణా, పారిశుధ్యం, వైద్య, విద్యుత్ తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు తన చాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావుతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి ఎలాంటి లోపాలకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు.

ప్రధాన ఉత్సవాలకు ప్రత్యేక చర్యలు.

.బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా ఫిబ్రవరి 24న జరిగే ఎదుర్కోలు మహోత్సవం, 25న స్వామివారి కళ్యాణ మహోత్సవం, 26న దివ్య విమాన రథోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజాప్రతినిధులు, వీఐపీలు హాజరవుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక భద్రత, దర్శన, రవాణా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు , పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి..

ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ శానిటేషన్, తాగునీరు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. క్యూలైన్లను క్రమబద్ధంగా నిర్వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

పటిష్ట పోలీసు బందోబస్తు

,ట్రాఫిక్ నియంత్రణ..బ్రహ్మోత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, భద్రతా చర్యలను సమర్థంగా అమలు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. గుట్టపైకి వెళ్లే ఘాట్ రోడ్లు, ఫుట్‌పాత్‌లలో గుంతలను వెంటనే పూడ్చాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు.ప్రత్యేక బస్సులు, వైద్య శిబిరాలు సిద్ధందూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అదనపు బస్సులు నడపడంతో పాటు పాత బస్టాండ్ నుంచి గుట్టపైకి షటిల్ సర్వీసులు నిర్వహించాలని సూచించారు. గుట్టపై, బస్టాండ్ వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖను ఆదేశించారు.

సమన్వయంతో ఘనంగా నిర్వహించాలి..

.భక్తుల భాగస్వామ్యంతో బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్

భువనగిరిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అఖండ జ్యోతి రథయాత్ర

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జ్యోతి రథయాత్రలో సందర్భంగా మంగళవారం సాయంత్రం పట్టణానికి చేరుకున్న రథయాత్రకు మున్సిపల్ చైర్మన్ తంగిళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ చైర్పర్సన్, వైస్ చైర్మన్ మంజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణంలోని భక్తులు స్వాగతం పలికారు. గత 32 సంవత్సరాలుగా రథయాత్ర భువనగిరి నుండి వెళ్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా ప్రజలను ఆశీర్వదిస్తున్న మన ప్రాంత ఇలవేల్పు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కృప పట్టణ ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖండ జ్యోతి యాత్ర ప్రధాన చైర్మెన్ సద్ది వెంకట్ రెడ్డి, సహా చైర్మన్ డాక్టర్ బుచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి దిడ్డి బాలాజీ,పట్టణ చైర్మన్ పక్కిర్ కొండల్ రెడ్డి, ప్రజా సంబంధాల కన్వీనర్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, దేవరకొండ నరసింహాచారి, ఎన్విడి నాగేశ్వరరావు రోటరీ క్లబ్ అఫ్ భువనగిరి అధ్యక్షులు పలుగుల ఆగేశ్వరరావు, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు డాక్టర్ సుమంత్ రెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జల మహేష్, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పాదరాజు శ్యామ్ మోహన్ రావు, ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు ఇటిక్యాల లావణ్య, రెడ్ క్రాస్ ప్రతినిధులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:

రెండు రోజులపాటు హాలియా పట్టణంలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా 24వ మహాసభలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో బలమైన ఉద్యమాలు నిర్వహించాలని, సంఘాన్ని మరింత పటిష్టం చేయాలని ఆయన అన్నారు. ఈనెల 18,19,20 తేదీలలో నిజామాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర నాలుగవ మహాసభలు జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ నల్గొండ జిల్లా నూతన ఆఫీస్ బేరర్స్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గా వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గా వట్టేపు శివకుమార్, గాదెపాక సూర్య తేజ, జిల్లా యశ్వంత్, సహాయ కార్యదర్శులు గా రమావత్ శోభన్ బాబు, బాసవాడ శైలజ, కోశాధికారి గా గోపగాని ఉదయ్ 25 మందితో జిల్లా సమితిని ఎన్నుకోన్నారు. అనంతర మహాత్మా గాంధీ యూనివర్సిటీ అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలనీ, యూనివర్సిటీలో అన్ని రకాల కోర్సులు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించి

అభివృద్ధి చేయాలి. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రభుత్వ ఎస్సీ,బీసీ,ఎస్టీ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి.ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి. కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలి. డ్రగ్స్, మద్యపానం ని అరికట్టాలి. నల్లగొండ, నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి,అన్ని కోర్సుల ల్యాబ్ లను ఏర్పాటు చేయాలి. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్ షిప్ లు మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి. కళాశాలలో ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ అరికట్టాలి. అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పోచంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు

భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి17

,ప్రభాత వార్త:

పోచంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని పోచంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అన్నారు, మంగళవారం మున్సి పల్ కేంద్రంలోని 12వ వార్డులో పర్యటించి పలు సమస్యల గురించి తెలుసుకోవడం జరిగిందిమున్సిపాలిటీలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని వార్డులలో ఉన్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కారానికి మార్గదర్శకాలను రూపొందిస్తామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేవరాయకుమార్, కాంగ్రెస్ నాయకులు తడక శంకర్, బిజిలి కుమార్, భోగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ టంటం భార్గవ్

బీబీనగర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ టంటం భార్గవ్ తో పాటు వివిధ పార్టీల నాయకులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. టంటం భార్గవ్ ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే తన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, అందుకోసమే బిఆర్ఎస్ లో చేరినట్లు భార్గవ్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, చెంగల వెంకట కిషన్ రావు, మాజీ సర్పంచ్ మాల్లాగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, జిల్లా నాయకులు పిట్టల ఆశోక్, మండల అధ్యక్షులు రచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, వార్డు సభ్యులు దేవరుప్పల పృథ్వీరాజ్, ఆకుల దివ్య సాయి కుమార్, నాయకులు గుంటిపల్లి లక్ష్మీనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, పంజాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక ఎద్దుల పందేలు

ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా (తిరుమలగిరి సాగర్) ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

:మండల పరిధిలో ని రాజవరం గ్రామంలోమహాశివరాత్రి పండగ సందర్భంగాగ్రామస్తులు ఏర్పాటుచేసిన....రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందెంల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన.....!!నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిఆయన మాట్లాడుతూసంస్కృతి,సంప్రదాయాలకు ప్రతిక ఎద్దుల పందేలు అని అన్నారు. ఎద్దులు మనకంటే ఎక్కువ పని చేస్తాయని, మూగజీవులపై రైతులకు ఎనలేని ప్రేమ ఉంటుందని అన్నారు. గతంలో కంటే ప్రస్తుతం ఎడ్లపందేలకు ఆదరణ ఎక్కువగా ఉందని, ఎద్దుల పందాలను నిర్వహిస్తున్నారని సమాచారం తెలిస్తే ఎంత దూరం నుంచైనా వస్తున్నాయని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో.....స్థానిక సర్పంచ్ ఊర్ల గొండ వెంకటయ్య,మాజీ సర్పంచ్,మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,బివి రమణ రాజు,మేరావత్ ముని నాయక్(ఆస్ట్రేలియా), ఎల్లాపురం సర్పంచ్ రావులపాటి రాజు,ఉప సర్పంచ్ సొడబోయిన పుష్పలత శ్రీనివాస్,మాజీ సర్పంచ్ పోలేపల్లి సైదమ్మ ఆంజనేయులు,వార్డు మెంబర్లు,సొసైటీ డైరెక్టర్ దేశ బాలు నాయక్, ఎంసీకేఆర్ యువసేన నాయకులు,ఇసుక మల్లి,గడ్డమీది నాగార్జున,రవీంద్ర చారి,పోలేపల్లి మహేష్,లింగాల శంకర్,పుల్లం రాజు,పెద్ద లచ్చయ్య, చింతకాయల నరసింహ, నరసరాజు,మద్దిమడుగు మహేష్,దుగ్గే శివ, గ్రామస్తులుపాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయ క్షేత్రం సందర్శన

డిగూడెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

: మండలం లోని సిరిపురం గ్రామంలో లో సమీకృత వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతు వాసికర్ల శేషు కుమార్, లక్ష్మి ప్రియా వ్యవసాయ క్షేత్రాన్ని మంగళవారం ఐ సీ ఏ ఆర్ ఆటారి జోన్ 10 డైరక్టర్ డాక్టర్ షేక్. మీరా సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో సహజ సిద్ధంగా పండిస్తున్న పంటలను పరిశీలించారు. సమీకృత వ్యవసాయం వైపు మిగతా రైతులు కూడా మొగ్గు చూపాలన్నారు. ఈ విధానంలో నిత్యం ఆదాయం పండుతున్న రైతు దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కే వి కే ఇంచార్జ్ నరేష్, ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త మొలుగూరి గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయ క్షేత్రం సందర్శన

డిగూడెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

: మండలం లోని సిరిపురం గ్రామంలో లో సమీకృత వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతు వాసికర్ల శేషు కుమార్, లక్ష్మి ప్రియా వ్యవసాయ క్షేత్రాన్ని మంగళవారం ఐ సీ ఏ ఆర్ ఆటారి జోన్ 10 డైరక్టర్ డాక్టర్ షేక్. మీరా సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో సహజ సిద్ధంగా పండిస్తున్న పంటలను పరిశీలించారు. సమీకృత వ్యవసాయం వైపు మిగతా రైతులు కూడా మొగ్గు చూపాలన్నారు. ఈ విధానంలో నిత్యం ఆదాయం పండుతున్న రైతు దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కే వి కే ఇంచార్జ్ నరేష్, ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త మొలుగూరి గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో అధిక మార్కులు సాధించాలి

కట్టంగూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త,

పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అధిక మార్కుల సాధించి గ్రామానికి గుర్తింపు తేవాలని మండలంలోని మునుకుంట్ల గ్రామ సర్పంచ్ గుల్లి నరేష్ అన్నారు. మంగళవారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు దాతల సహకారంతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాల నుండి మండల స్థాయిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కడారి మల్లేష్, బిజెపి జిల్లా నాయకులు ముడుసు బిక్షపతి, దాత నిమ్మనగోటి జలంధర్, గంగనబోయిన వీరాంజనేయులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బొడ్డుపల్లి వెంకటయ్య, మారయ్య తదితరులు ఉన్నారు.

డిండి మండల కేంద్రంలో ఘనంగా కే సి ఆర్ జన్మదిన వేడుకలు

డిండి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త,

డిండి మండలం బీ ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ జాతిపిత జన్మదిన వేడుకకు ముఖ్య అతిథిగా పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ పాల్గొని కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజీనేని వెంకటేశ్వర రావు, పి ఏ సీ ఎస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రావు, రాఘవాచారి, డిండి టౌన్ అధ్యక్షులు గిరమోని శ్రీను, తిరుపతయ్య, పీర్ మహ్మద్, ఎం డీ.రషీద్ , ఓర్సు ముత్యాలు, నజీర్, పిల్లి వెంకటయ్య సింగరాజుపల్లి మాజీ సర్పంచ్ పొనుగోటి రవీందర్ రావు, తండు చంద్రయ్య, జూలూరి వెంకటేష్, మునగపాటిశీను, వినోద్ వార్డు మెంబర్ గుర్రం సురేష్, మద్దెల వెంకటేష్ తోకల మురళి వేముల వెంకటేశ్వరరావు చాత నరేందర్ , సుంకరి చంద్రయ్య (మెడికల్) బాసీద్, ఎం డి ఖలీల్, బాబా, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జే ఆర్ ఎఫ్ కు అర్హత సాధించిన విద్యార్థులు

సాహిత్యం సృజన రంగాలలో విద్యార్థులు ప్రతిభ చూపించాలి: వి సి

నార్కెట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 17 మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ లోని తెలుగు శాఖకు చెందిన విద్యార్థులు యూజీసీ నిర్వహించిన జాతీయ అర్హత పరీక్షలో ప్రతిభ కన బరిచారు. వీరిలో లింగరాజు, నవ్య ఇద్దరూ జేఆర్ఎఫ్ కు అర్హత సాధించారు. శ్రీధర్, అంజి, జగన్, ఎస్ కే సనా, ప్రశాంత్, మల్లేపల్లి మమతలు పీహెచ్డీ లో ప్రవేశం పొందడానికి అర్హత సాధించారు. అదేవిధంగా 21వ శతాబ్దపు స్త్రీల సాహిత్యం సమాలోచన అనే అంశంపై కర్నూల్ లో నిర్వహించిన అంతర్జాతీయ సెమినార్లో పత్ర సమర్పణ చేసిన విద్యార్థులు మంద స్నేహిత, ధరంసోత్ లలిత మరియు ఆంధ్రప్రదేశ్లో నిర్వహించే అంతర్జాతీయ రచయితల మహాసభలకు ఎంపికైన కాట్రావత్ గణేష్ లను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాహిత్య సృజన రంగాల్లో నిరంతరం కృషి చేస్తూ విశ్వవిద్యాలయానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ కే అరుణ ప్రియ,తెలుగు అధ్యాపకులు డాక్టర్ మ్యాతరి ఆనంద్, డాక్టర్ మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ సి అనిత కుమారి, శ్రీ కె. అనిల్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

ఘనంగా మునగాల యాదగిరి అభినందన

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 17

జ్యోతిష్య శాస్త్రము గొప్పదని ప్రముఖ జ్యోతిష్యులు తాడూరి దత్తాత్రేయ సిద్ధాంతి అభిప్రాయపడ్డారు. మంగళవారం నార్కట్పల్లి మండల కేంద్రంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం ప్రాంగణంలో జరిగిన మునుగోడు వాస్తవ్యులు సిద్ధాంతి డా. మునగాల యాదగిరి ఆచార్యులు అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ మునగాల యాదగిరి జ్యోతిష్య శాస్త్రంలో పరిశోధన చేసి జ్యోతిష్య యోగశాస్త్ర యూనివర్సిటీ ఫ్లోరిడా వారి నుండి డాక్టరేట్ స్వీకరించిన సందర్భంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నార్కెట్పల్లి వారు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు పెందోట సోము నిర్వహణలో డాక్టర్ ఉత్తర పెల్లి రామాచార్యులు సభాధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన తాడూరి దత్తాత్రేయులు, ఆచార్యులు డాక్టర్ రథం మదనాచార్యులు,బేతోజు సత్యనారాయణ శాస్త్రి, నాగార్జున, సత్యనారాయణ శర్మ, మొదలగువారు మునగాల యాదగిరి ఆచార్యులు పంచాంగ గణితంలో మరియు జ్యోతిష్య శాస్త్రంలో చేస్తున్నటు వంటి కృషిని అభినందించారు. సామాన్యమైన కుటుంబంలో జన్మించి జ్యోతిష్యము పంచాంగ సిద్ధాంతంలో అపూర్వమైన ప్రతిభ చాటుతున్నటు వంటి యాదగిరి, మరిన్ని పురస్కారాలు అందుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయ పూజారి ఉత్తరపెల్లి అనంతాచార్యులు, అద్దంకి కృష్ణమాచార్యులు, కూరెళ్ళ నరసింహాచారి, డా. మునగాల యాదగిరి ఆచార్యులు శిష్యులు పాల్గొని ఆయనను అభినందనలు.

ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) 72వ జన్మదిన వేడుకలను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మిప్రసన్న నర్సింహ గౌడ్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రెడపాక సురేష్ ఆపార్టీ శ్రేణులతో కలిసి కేకును కట్ చేసి కార్యకర్తలకు, గ్రామస్తులకు పంచిపెట్టారు. హ్యాపీ బర్త్ డే సీఎం కేసీఆర్, కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఉద్యమాన్ని చేపట్టారని అన్నారు. పదవులను తృణప్రాయంగా త్యజించి, ఆమరణ నిరాహార దీక్ష చేసి, చావు నోటి వరకు వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ ప్రధానకార్యదర్శి బొడిగె సాయికుమార్, వార్డు సభ్యులు బొడిగె రాధిక ప్రభాకర్, రత్నం నాగరాజు, నాయకులు కొయగూర నర్సింహ, భీమిడి చిన్న వెంకట్ రెడ్డి, బుస్సు భిక్షపతి, రత్నం నర్సింహా, బొడిగె రవీందర్, మొహమ్మద్ వాజీద్, రాచకొండ అయిలయ్య, మొహమ్మద్ గాలీబ్, అంబాల మారయ్య, గోపగోని అంజయ్య, కుంభం బలరాం, బుస్సు అరుణ్, పంతంగి పవన్, కొయగూర వెంకటేష్, వెల్లంకి విజయ్ కుమార్, లింగారెడ్డి, లింగాచారి, బండ జశ్వంత్, బుస్సు అశోక్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన మంత్రి కోమటిరెడ్డి

క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇరువురిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలా చర్యలు తీసుకుని తెలంగాణ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి శివారులో జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న వ్యక్తిని ద్విచక్ర వాహనంపై వస్తున్న మరో వ్యక్తి ఢీకొట్టింతో ఇరువురికి గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలి లావున్నాయి.. శాలిగౌరారం మండలం భైరవునిబండ గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి గుండ్రాంపల్లి గ్రామ శివారులోని బతుకమ్మ సమీపంలోని హెచ్ పీ పెట్రోల్ బంక్ వద్ద ఉన్న మొబైల్ టిఫిన్ సెంటర్ వద్ద టిఫిన్ చేసి రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో తూర్పుగోదావరికి జిల్లాకు చెందిన వెంకట్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తూ అతడిని ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో నల్గొండ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రమాదాన్ని గమనించి కాన్వాయ్ ను వెంటనే ఆపించి వారి వద్దకు వెళ్లారు. బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులను అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. అలాగే వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, బాధితుల ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డుపై ప్రమాదం జరిగితే మనకెందుకులే అని పట్టించుకోకుండా వెళ్తున్న నేటి కాలంలో ఒక మంత్రిగా ఉండి తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టి మానవత్వం చాటిన మంత్రి కోమటిరెడ్డిని అక్కడి ప్రజలు, ప్రయాణికులు మెచ్చుకున్నారు.

ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 17

తెలంగాణ జాతిపిత, గులాబీ దళపతి, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసిఆర్) జన్మదినంను పురస్కరించుకొని నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ ఏర్పాటుకు, అభివృద్ధికి, కేసీఆర్ చేసిన సేవలను స్మరించుకుని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన త్యాగాలు, రాష్ట్ర అభివృద్ధికి తీసుకున్న దూరదృష్టి నిర్ణయాలు, రాష్ట్ర ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ తోటే సాధ్యమని,వచ్చే ఎన్నికల్లో ఇది ప్రజలు తప్పక నిరూపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి, కేసీఆర్ కు దీర్ఘాయుష్షు కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.